17 వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
01 గురువారం, ఆగస్టు 2024 పేజీలు: 08

# హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు



మదనపల్లె క్రైమ్ మేజర్‌న్యూస్ : కేరళ రాష్ట్ర కార్మికున్ని కత్తితో పొడచి హత్య చేసి, అడ్డొచ్చిన మరొక వ్యక్తిని కత్తితో దాడి చేసిన గాయపరచిన కేసులో నిందితునికి మదనపల్లె రెండవ అదనపు జిల్లా జడ్జి బందెల అబ్రహాం జీవిత ఖైదు విధిస్తూ బుధవారం సంచలన తీర్పు చెప్పారు. ఏపీపీ జయ నారాయణరెడ్డి, టూ టౌన్ సీఐ యువరాజ్, ఎస్ఐ వెంకట సుబ్బయ్యలు తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లి పట్టణం, భాగ్యలక్ష్మి రైస్ మిల్లు ఆవరణలో తయారు చేస్తున్న టైర్ల రిబెల్ట్ కంపెనీలో పని చేయడానికి వచ్చిన కేరళ రాష్ట్రం, త్రిసూర్ జిల్లా, మడెకేరా గ్రామానికి చెందిన మణికంఠను అతి దారుణంగా పొడిచి మరో వ్యక్తి పై కత్తితో దాడి చేసి హత్యా యత్నానికి పాల్పడ్డ నిందితుడు చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని చౌడేపల్లి మండలం, గోసుల కురపల్లి కు చెందిన వంకర సుబ్రహ్మణ్యం (36) కార్మికుడు మణికంఠన్, మరో వ్యక్తి రాజేష్ ను 2016 ఆగస్టు 8 రాత్రి ఏడు గంటలకు వంకర సుబ్రహ్మణ్యం కత్తితో పొడిచి గాయపరిచాడు. ఈ ఘటనలో మణికంఠం అక్కడి కక్కడే దుర్మరణం చెందగా, రాజేష్ ప్రాణాపాయ స్థితికి చేరుకోవడంతో అతన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై అప్పటి రెండవ 4లో

## మూడేళ్లు గడుస్తున్నా..

# అసంపూర్తిగా అంజన్న ఆలయం



కడప ఐటిబ సర్కిల్, మేజర్‌న్యూస్: కడప జిల్లాలోని పవిత్రమైన పుణ్యక్షేత్రాలలో గండి క్షేత్రం ఒకటి. మూడేళ్లు గడుస్తున్నా ఆంజనేయ స్వామి ఆలయం అసంపూర్తిగానే ఉంది. దీంతో భక్తులలో నిరుత్సాహం నెలకొంది. పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం మారెళ్ళ మడక పంచాయతీ పరిధిలో ప్రాచీన కాలము నాటి గండి క్షేత్రం వెలసి ఉంది. ఆలయానికి పురాతన చరిత్ర కూడా ఉంది. ఇక్కడ వీరాంజనేయ స్వామి వెలసి ఉన్నాడు. ఈ ఆలయం టిడిపి కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అంచలంచలుగా అభివృద్ధి చెందింది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గండి క్షేత్రంలో భక్తులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో మొత్తం రూ. 20 కోట్ల వ్యయంతో ఆలయం అభివృద్ధికి అప్పటి ముఖ్యమంత్రి జగన్ సంకల్పించారు. అభివృద్ధితోపాటు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అప్పటి సీఎం జగన్ సంకల్పించారు. ఆలయ 4లో

# 1వ తేదీనే అందరికీ పెన్షన్ల పంపిణీ

## జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



కడప కలెక్టరేట్ మేజర్‌న్యూస్: ఆగస్టు 1వ తేదీన "ఎన్టీఆర్ భరోసా పెన్షన్" లబ్ధిదారు లందరికి ఇంటి వద్దనే 100% పెన్షన్ పంపిణీ చేసేలా అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నామని.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు.మంగళవారం సాయంత్రం విజయవాడ సిఎస్ క్యాంప్ కార్యాలయం నుండి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమంపై.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తోపాటు.. జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జెడ్పి సీఈఓ సుధాకర్ రెడ్డి, డిపివో ప్రభాకర్ రెడ్డి, కుడ విసి వై.ఓ. నందన్, కెఎంసి అదనపు కమిషనర్ రాకేష్, డిఆర్డిఎ ఏపిడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. సీఎస్ విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో ఆగస్టు ఒకటవ తేదీనే 100% పూర్తి చేయాలని సంబందిత అధికారుల ను ఆదేశించారు. ఈ మేరకు 31వ తేది మధ్యాహ్నంలోగా సంబంధిత బ్యాంకుల నుండి పెన్షన్ మొత్తాన్ని ముందే డ్రా చేసుకొని పంపిణీకి సిద్ధం చేసు కోవాలన్నారు. ఆగస్టు 1వ తేదీన ఉదయం 5-30 గంటలకే సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబా టులో ఉండి 6 గంటలకే పెన్షన్ మొత్తాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్త వహించాలన్నారు. పెన్షన్ల పంపిణీకి సంబంధించి బయోమెట్రిక్ డివైస్ సమస్యలు లేకుండా చూసు కోవాలని, ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే జిల్లా కేంద్రానికి తెలియజేసి సమస్యనుపరిష్కరించుకోవాలన్నారు. పెన్షన్లు పొందేలబ్ధిదారులందరూ ఇళ్లవద్ద అందుబాటులో ఉండి పంపిణీచేసేసిబ్బందికిసహకరించాలన్నారు. పింఛన్ల పంపిణీ పై సంబంధి త అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# బిటెక్ విద్యార్థి ఉరి వేసుకుని ఆత్మహత్య



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : ఉరేసుకొని బీటెక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన మదనపల్లెలో బుధవారం వెలుగు చూసింది. మృతుడి కుటుంబ సభ్యులు తాలుక పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని కురబలకోట మండలం, రామిగానిపల్లికి చెందిన మధుసూదనరెడ్డికి ఒక్కగానొక్క కొడుకు నవీన్ కుమార్(19) తిరుపతిలోని ఓ ప్రయివేట్ కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. ఇటీవల వెలువడిన మొదటి సంవత్సరం బీటెక్ ఫలితాల్లో రెండు సబ్జెక్టులు ఫైయిలయ్యాడు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురై తిరుపతి కళాశాల నుండి మంగళవారం సాయంత్రం ఇంటికి బయల్దేరాడు. మార్గ మధ్యంలోని మదనపల్లె మండలం సీటీఎం లో బస్సు దిగి అంగళ్ళు రోడ్డులో కొంచెం దూరం వెళ్లి రాత్రి 8:30 తల్లిదండ్రులకు ఫోన్ చేసాడు. కాలేజీ లో చెప్పే పాఠాలు తనకు సరగా అర్థం కావడం లేదని, దీంతో రెండు సబ్జెక్టు లు ఫెయిలయ్యానని బాధపడ్డాడు. అధ్యాపకులు సరిగా పాఠాలు 4లో

# పట్టణాభివృద్ధికి కౌన్సిలర్లు సహకరించాలి

## శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి




ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం ప్రశాంతంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ సమావేశానికి ముఖ్య అతిథి లుగా ఎక్స్ అఫీషియల్ సభ్యులుగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ హాజరయ్యారు. అజెండా లోని 17 అంశాలలో 16 అంశాలు ఆమోదించడంతో పాటు పురపాలక పరిధిలో కాల్వల పూడికతీత కొరకు మంజూరైన ప్రభుత్వ నిధులతో ఆమోదం కొరకు ప్రవేశ పెట్టిన టేబుల్ అజెండా లోని అంశాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యులందరూ ఆరోపణలపై కాకుండా అభివృద్ధిపై దృష్టి సారించాలని తెలిపారు. పురపాలక పరిధిలోని అన్ని వార్డులలో పూడికలు తీయించాలని ఎమ్మెల్యే వరద సూచించారు. రానున్న దసరా ఉత్సవాల సందర్భంగా మెయిన్ బజార్ లో ఉన్న గుంతలను పూడ్చాలని పలువురు కౌన్సిలర్లు కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. అలాగే పట్టణంలోని వార్డుల్లో ఉన్న గుంతలు కూడా పూడ్చాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్యాచ్ ల ద్వారా పని జరగని నేపథ్యంలో గుంతలు వున్న వరకు నూతన తారు రోడ్డు నిర్మాణం అయినా చేయాలని సూచించారు. తన వార్డులో కాల్వ పోరంబోకు స్థలాన్ని ఆక్రమించి ఇళ్లు నిర్మించారని, ఆ స్థలంలో నిర్మాణాలకు ఏవిధంగా ప్లాన్ అప్రూవల్ చేశారని కౌన్సిలర్ చింతకుంట సరిత అధికారులను ప్రశ్నించారు. స్పందించిన టిపిఓ మునిరత్నం అలాంటి స్థలాలకు అనుమతి ఇవ్వమని, నిర్మించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి మాట్లాడుతూ తన వార్డులో ఆక్రమణలు చేసి నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేశారని, ఎమ్మెల్యే ఆదేశించినా అధికారుల నిర్లక్ష్యం తగదన్నారు. కమిషనర్ రఘునాథ రెడ్డి స్పందిస్తూ నోటీసులు పంపామని త్వరలోనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కౌన్సిలర్లు ఇర్ఫాన్ భాష వంగనూరు మురళీధర్ రెడ్డి నాగేంద్రారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా టిపిఓ అధికారి 4లో

## లారీ డ్రైవర్‌కు జైలు శిక్ష, జరిమానా

కడప క్రైమ్ మేజర్ న్యూస్: మద్యం సేవించి లారీ నడుపుతూ కడప జిల్లా రవాణా శాఖ అధికారుల తనిఖీల్లో పట్టుబడ్డ లారీ డ్రైవర్ కు 10 రోజుల జైలు శిక్ష, రూ 3500/- జరిమానా విధిస్తూ.. కడప ఫస్ట్ స్పెషల్ జెఎస్ ఎమ్ కోర్టు తీర్పునిచ్చింది. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయ్ చంద్రన్ వయసు 31, ఈ నెల 30న రాత్రి మద్యం సేవించి లారీ నడుపుతుండగా. రవాణా శాఖ తనిఖీల్లో చింతకొమ్మ దీన్నే పోలీసుల బ్రీత్ అనలైజర్ లో 500 పాయింట్ల మీటర్ రీడింగ్ నమోదుతో పట్టుబడ్డాడు. ఎమ్ వి యాక్ట్ సెక్షన్ ల క్రింద కేసు నమోదు చేసి పోలీసులు కోర్టుకు హాజరు పరిచారు. బుధవారం కోర్టు విచారణలో సాక్షాధారాలతో నేరం రుజువు కావడంతో కోర్టు శిక్ష విధించినట్లు చింతకొమ్మ దీన్నే సి.ఐ. ఎస్ డి శివశం కర్ నాయక్ తెలిపారు.

## అవయవ దాత, బాడీ డోనర్

### జంపా కృష్ణ కిషోర్ నేటి తరానికి ఆదర్శప్రాయులు
### ప్రధానోపాధ్యాయులు బండి సుధాకర్ రెడ్డి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: మరణంలోనూ జీవిస్తున్న.. అవయవ దాత,శరీర దాత ,సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు పరితపించే గొప్ప సంఘసంస్కర్త జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక సభ్యులు జాతీయ ప్రధాన కార్యదర్శి అయినటువంటి జంప కృష్ణ కిషోర్ నేటి తరానికి ఆదర్శప్రాయులని, మరణించినప్పటీ సమాజానికి సేవలందిస్తున్నలికీ,శే॥ జంపా కృష్ణ కిషోర్ అని ఇస్లాంపురం పులివెందుల జిల్లా పరిషత్తు ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి సుధాకర్ రెడ్డి కొనియాడారు. బుధవారం ఇస్లాంపురం పులివెందుల జిల్లా పరిషత్తు ఉర్దూ ఉన్నత పాఠశాల నందు జన విజ్ఞాన వేదిక జాతీయ సమాచార కార్యదర్శి పి.సనావుల్లా ఏర్పాటు చేసిన 'జంపా కృష్ణ కిషోర్' పప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్మరణ సభ నందు పాల్గొని మాట్లాడుతూ..మనిషి కి మానవత్వం కరువైపోతున్న నేటి సమాజం లో మానవ సేవే మాధవ సేవ అని నమ్మి ,ఉత్తమ పౌర సమాజం కోసం తను నమ్మిన సిద్ధాంతాల కోసం జన విజ్ఞాన వేదిక ద్వారా ఎన్నో వందలాది చైతన్య, అవగాహన సదస్సులు నిర్వహించి తన జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన గొప్ప సంఘసంస్కర్త జంపా గారిని... ఇలాంటి మహనీయులను విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలందరూ ఆదర్శంగా తీసుకొని జీవించాలన్నారు.. తనలాగే ప్రతి ఒక్కరూ తమ మరణానంతరం ఎందుకు పనికిరాకుండా పోయే దేహాన్ని, అవయవాలను వృధా కాకుండా మరొకరికి ఉపయోగపడేలా అవయవ దానం,శరీర దానం చేయాలని పిలుపునిచ్చారు.జన విజ్ఞాన వేదిక జాతీయ సమాచార కార్యదర్శి పి.సనావుల్లా మాట్లాడుతూ.. జెవివి సంస్థ వ్యవస్థాపక సభ్యులలో తనతో పాటు జపాటు గారు ఎన్నో కార్యక్రమాలు పాల్గొన్నారని తన తుది శ్వాస వరకు సంస్థ కోసం పనిచేశారని కొనియాడారు. తన మరణం తరువాత తన శరీరాన్ని బావి వైద్యులు కోసం మెడికల్ కాలేజ్ విద్యార్థులకి ఉపయోగ పడాలని కోరుకున్నారని బాడీ వారి 'పార్థివ దేహాన్ని' సిద్ధార్థ మెడికల్ కాలేజ్ కు అందచేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు అబ్దుల్ లతీఫ్, యూనస్, ప్రహ్లాద, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన చెరుకూరి రవి



కలసపాడు మేజర్ న్యూస్ : బద్వేల్ నియోజకవర్గం యువ నాయకుడు చెరుకూరి రవికుమార్ బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆయన చాంబర్లో మర్యాదపూర్వ కంగా కలిశారు. తదనంతరం బద్వేల్ నియోజక వర్గ రాజకీయ పరిస్థితులను ఆయనకు వివరించమన్నారు. పార్టీ కోసం కష్టపడిన నిజమైన కార్యకర్తలను గుర్తించాలని కోరారు. కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తించి సముచిత స్థానం కల్పిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు చెరుకూరి రవికుమార్ తెలిపారు.

## ఆగస్టు 4న రెవెన్యూ భూబాధితుల సమావేశం

### రెవెన్యూ భూబాధితులకు అండగా పోరాడుతాం
### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య



మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్: మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం లో జరిగిన ప్రభుత్వ రికార్డుల కాల్చివేతను నిరసిస్తూ ఆగస్టు 4వ తేదీన రెవెన్యూ భూబాధితులతో సిపిఐ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించబోతున్నామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య ప్రకటించారు.ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం లో రెవెన్యూ అధికారులు భూకబ్జాదారులు కలిసి,వారు చేసిన అవినీతి అక్రమాలను బయటపడకుండా చూడ్డం కోసమే ప్రభుత్వ రికార్డులను తగల బెట్టారన్నారు.ఈ ఘటన అనంతరం అనేక మంది పేదలు తమ భూములను బలవంతంగా లాక్కున్నారని,మాభూములు మాకు ఇప్పించండి అని మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని,ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ ప్రధాన కార్యదర్శి సిసోడీయాకి ఐదువందలకుపైగా పిర్యాదులు ఇచ్చారని వీరికి న్యాయం చేయాలని,వీరికి అండగా సిపిఐ నిలబడుతుందని,రెవెన్యూ భూబాధితులతో సిపిఐ ఆధ్వర్యంలో ఆగస్టు 4వ తేదీన సమావేశం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో బాధితులు పట్ల పోరాటానికి సిపిఐ రూపకల్పన చేస్తుందని,బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, జిల్లా కార్యద్శి పి.ఎల్.నరసింహులు,సహాయ కార్యదర్శి మహేష్, కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, సాంబశివ, మనోహర్ రెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి, మాధవ్, రెడ్డి, సూరి, తిరుమల, దేవ, శోభ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మిట్స్ కళాశాల చక్కని వేదిక

### - ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ నాదెళ్ల ద్వారకనాథ్ స్పష్టం



కురబలకోట, మేజర్‌న్యూస్ : ఇంజనీరింగ్ విద్యలో సరికొత్త ఒరవడిని సృష్టి స్తున్న అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బి.టెక్ మొదటి సంవత్సరం తరగతులను బుధవారం ప్రారంభించారు. ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ నాదెళ్ల ద్వారకానాథ్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మరియు మొదటి సంవత్సరం విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం లో ఆర్ ఆర్ ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ నాదెళ్ల ద్వారకానాథ్ మాట్లాడుతూ కళాశాలలో చేరిన విద్యార్థులను మరియు తమపై ఉన్న నమ్మకంతో తమ పిల్లలను ఇక్కడ చేర్చిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ ను పెంపొందించుకోవాలన్నారుమా కళాశాలలో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తామని ఆయన అన్నారు.కళాశాలలోని విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో ఇంటర్న్షిప్ లను అందజేస్తున్నామని,విద్యార్థులు పరిశోధన రంగంలో రాణించాలన్నారు.విద్యార్థులు ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్,డేటా సైన్స్,బ్లాక్ చైన్ మరియు మెషిన్ లెర్నింగ్ వంటి నూతన సాంకేతిక అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.విద్యార్థులు పరిశోధన రంగంలో రాణించాలని పరిశోధనలపై దృష్టి సాధించాలన్నారు.మా కళాశాలకు ఎన్.బి.ఎ, నాక్ ఎం అక్రిడిటేషన్లు ఉన్నాయన్నారు. విద్యార్థులు కళాశాలలో గల ల్యాబ్,లైబ్రరీ,ఇన్నోవేషన్ సెల్,మొదలైన వాటిని సకాలంలో వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిషప్ అరుళయ్య సేవా గుణం స్ఫూర్తి దాయకం



కడప సిటి, మేజర్‌న్యూస్: బిషప్ అరుళయ్య సేవా గుణం స్ఫూర్తి దాయకమని, చిన్న పెద్ద, ధనిక పేద, బంధుప్రీతి, ప్రాంతీయ, భాషా అభిమానం లేకుండా అందరిని సమానంగా, సమానత్వంతో చూడడం ద్వారానే అరుళయ్య అందరివాడు అయ్యాడని, శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్ అన్నారు. అరుళయ్య 21వర్ధింతిని పురస్కరించుకొని మరియాపురం సెయింట్ మేరీస్ కథిడ్రల్ చర్చిలోని ఆయన గాట్ వద్ద సొసైటీ సభ్యులతో కలసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ,అరుళయ్య అభివృద్ధిలో ముందుచూపు కలవాడని, భవిష్యత్ కాలానికి, తరానికి ఏది అవసరమో! ముందుగా తెలుసుకొని సమకూర్చిన వాడని, ఆయన అన్నారు ఆయన సేవలు అందరికీ మార్గదర్శకం కావాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో అల్లూరి జోజప్ప రాగూర్ అరుళయ్య, రాజేష్, పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి



వేంపల్లె మేజర్ న్యూస్: ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి అని జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ డిఎఫ్ఓ గురు ప్రభాకర్, సబ్ డిఎఫ్ఓ స్వామి వివేకానంద లు పేర్కొన్నారు. బుధవారం వేంపల్లె అటవీశాఖ రేంజ్ అధికారి పి. బాల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో గత 35 ఏళ్లుగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా పని చేసి పదవీవిరమణ చేసిన షేక్ నామే రసూల్ ఆయన భార్య షేక్ సర్దారూన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఫ్లయింగ్ స్క్వాడ్ డిఎఫ్ఓ గురు ప్రభాకర్, సబ్ డిఎఫ్ఓ స్వామి వివేకానంద మాట్లాడుతూ విధి నిర్వహణలో 35 ఏళ్లుగా ఎన్నో ఒడిదుడుకులు, ఎన్నో కష్టనష్టాలు, పైఅధికారులతో ప్రశంసలు పొందిన షేక్ నామే రసూల్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ఎఫ్ఆర్ఓ నయిమ్ ఆలి, కడప ఎఫ్ఆర్ఓ ప్రసాద్, వేంపల్లె డిఎఫ్ఆర్ఓ సుబ్బయ్య, కడప జిల్లా యూనియన్ లీడర్స్ నాగరాజు, శ్రీనివాసులు, రాజశేఖర్ రాజు, నాగూరు బాషా, మధు, శివమోహన్ రెడ్డి, మనోహర్ బాబు, బేబి, రెడ్డి కుమారి, శ్రీను, సుబ్బరాయుడు, శ్రీనాథ్ రెడ్డి , సంజీవరెడ్డి, సుబ్బయ్య, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

## ఒరిగిన విద్యుత్ స్తంభం

### పట్టించుకోని విద్యుత్ అధికారులు



పెద్దముడియం మేజర్ న్యూస్ : పెద్దముడియం మండల పరిధిలోని బలపన గూడూరు గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దగ్గర విద్యుత్ స్తంభం క్రాక్ ఇచ్చి స్తంభం విరిగి క్రిందికి వాలింది. పక్కనే స్కూల్ పిల్లల పాఠశాల ఉండడంతో, వర్షాలు పడుతున్న తరుణంలో క్రాక్ ఇచ్చి నేలకొరిగితే పెను ప్రమాదం జరిగే పరిణామాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ అధికారులు విద్యుత్ స్తంభాన్ని పునరుద్ధరించాలని గ్రామ సర్పంచ్ ముక్కామల శోభాదేవి విద్యుత్ అధికారులకు తెలియజేసినప్పటికీ ఇప్పటికీ మూడు నెలల దాటిన, విద్యుత్ అధికారులు రేపు మాపు అని కాలయాపన చేస్తు న్నారే తప్ప సమస్య పరిష్కారం చేయడం లేదని, గ్రామ సర్పంచ్ సోబాదేవి తెలిపారు. ఈ విషయంపై పెద్దముడియం మండలం పత్రిక ప్రతినిధి విద్యుత్ ఏఈ వివరణ అడుగగా విద్యుత్ సిబ్బంది అందుబాటులో లేరని సిబ్బందిని చూసుకొని త్వరలోనే విద్యుత్ స్తంభాన్ని పునరుద్ధరించుతామని తెలిపారు.

సూర్య
www.SURYAA.com
01 గురువారం, ఆగస్టు 2024

# రెండు ఇళ్లల్లో చోరీ



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ :మదనపల్లె మండలం, తట్టువారి పల్లి, బోడుమల్లు దిన్నెలో దొంగలు రెండు ఇళ్లల్లో చోరికి పాల్పడ్డారు. ఇంట్లోకి చొరబడి నగలు, నగదును దోచుకెళ్లారు. ఈ సంఘటన మంగళవారం వెలుగు చూసింది. మదనపల్లె మండలం, తట్టివారిపల్లె సమీపంలోని శ్రీవారి నగర్ లో ఉపాధ్యాయుడు గురుమూర్తి నివాసముంటున్నారు. ఆదివారం కుటుంబ సభ్యులందరూ ఇంటికి తాళాలు వేసి కలికిరిలో జరుగుతున్న జాతరకు వెళ్లారు. ఇంటికి తాళాలు వేసి ఉండడాన్ని గమనించిన దొంగలు తాళాలు పగలగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. బీరువాలను తెరిచి అందులో ఉన్న విలువైన బంగారు, వెండి ఆభరణాలు, నగదు దోచుకెళ్లి నట్లు బాధితులు వాపోతున్నారు. సుమారు రూ. 5 లక్షలకు పైగా విలువైన వస్తువులు, నగదు అపహరణకు గురైనట్లు తాలుక పోలీసులు పిర్యాదు చేశారు. అలాగే బోడిమల్లు దిన్నెలో ఉండే పాల రెడ్డెప్ప ఇంట్లో దొంగలు తాలాలు పగలగొట్టి డబ్బు, బంగారు ఎట్టుకెళ్లారు. ఈ రెండు ఘటనలపై విచారించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చిన కూటమి ప్రభుత్వం



సిద్ధవటం మేజర్‌న్యూస్: పేద మధ్య తరగతి ప్రజల పక్షపాతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన ద్వారా పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు యువ నాయకులు తుర్రా ప్రతాప్ నాయుడు మాట్లాడుతూ భారతదేశ రాజకీయాల్లో మునుపేన్నడు ఏ రాష్ట్రంలో కానీ ఏ పార్టీ ప్రభుత్వం గానీ పేదల పక్కా గృహాలకు నాలుగు లక్షల రూపాయలు కేటాయించిన దాఖలాలు కనిపించవు పేదలకు అట్టడుగు వర్గాల వారికి ఎస్సీ, ఎస్టీ బీసీలకు ఓసిలలో నిరుపేదలైన వారికి ఒక గృహాలు నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు కేటాయిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సువర్ణ అధ్యాయాలలో లిఖించబడింది. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు చొప్పున పక్క గృహాల నిర్మాణాలకు కేటాయిస్తామని చెప్పి ప్రకటించడం పట్ల కూటమి ప్రభుత్వం పట్ల చంద్రబాబు నాయుడు నిర్ణయం పట్ల రాష్ట్రవ్యాప్తంగా సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది గతంలో జగన్ రెడ్డి ప్రభుత్వం పక్కా గృహ నిర్మాణానికి కేవలం ఒకటిన్నర సెంటు కేటాయించగా ఈరోజు ఆ స్థలాన్ని మూడు సెంట్లు పెంచితే పట్టణాల్లో రెండు సెంట్లు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం చంద్రబాబు దేశ చరిత్రలో నిలిచిపోతారని ప్రజల గుండెల్లో అలాగే పేద పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలియజేస్తున్నారు ఈ కార్యక్రమంలో కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు సజావుగా జరపాలి



కె.వి పల్లి మేజర్‌న్యూస్ : మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల యాజమాన్య కమిటీ ఎన్నికలు సజావుగా జరపాలని మండల విద్యా శాఖాధికారులు శ్రీ పి.రెడ్డి భాషా, శ్రీ డి.సుబ్రమణ్యం రెడ్డి తెలిపారు. ఈ రోజు మండలంలోని అందరి ప్రధానోపాధ్యాయులు కి స్థానిక ఆదర్శ పాఠశాల నందు మండల విద్యా శాఖాధికారులు శ్రీ. రెడ్డి బాషా, సుబ్రమణ్యం రెడ్డి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రెడ్డి ప్రదీప్, కె.వి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ ఆధ్వర్యం లో ప్రధానోపాధ్యాయులు కి ఎన్నికల నిర్వహణ పై అవగాహన కల్పించడం జరిగింది.ఆగస్ట్ 1వ తేదీన నోటిఫికేషన్ , ఓటరు జాబితా ప్రదర్శన,ఆగస్టు 8 వ తేదీన కమిటీ ఎన్నికలు నిర్వహించి, మెంబర్లు, వైస్ ఛైర్మన్, చైర్మన్‌లను ఎన్నుకోవాలని తెలియచేశారు. ఎటువంటి వివాదాలకు చోటివ్వకుండా సజావుగా జరపాలని తెలియజేశారు. ఈ సమావేశంలో మండల విద్యా శాఖాధికారులు, ప్రిన్సిపాల్‌లు, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

# కమీషనర్‌గా ఐఏఎస్ అధికారినే నియమించాలి

### సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ



కడప అర్బన్, మేజర్‌న్యూస్: గత కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ వారం రోజుల క్రిందట రిలీవ్ అయినప్పటికీ కడప నగరపాలక సంస్థకు వెంటనే కొత్త కమిషనర్ ను నియమించడంలో ప్రభుత్వం తాత్సారం చేయడం తగదని సిపిఐ కడప నగర కార్యదర్శి యన్.వెంకట శివ పేర్కొన్నారు.ఈనెల 20వ తేదీన ప్రభుత్వం ప్రకటించిన ఐఏఎస్ అధికారి తేజ్ భరత్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించని నేపథ్యంలో మరో ఐఏఎస్ అధికారికి బాధ్యతలు అప్పజెప్పేందుకు ప్రభుత్వం వెంటనే చిత్తశుద్ధితో వ్యవహరించాలన్నారు. జూలై 23 నుండి ఇప్పటివరకు రెగ్యులర్ కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి లేకపోవడంతో నగర పాలక పాలన గాడి తప్పుతోందన్నారు. ఇప్పటికే ఇంజనీరింగ్ విభాగంలో పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ఫైళ్లను మాయం చేసినట్లు పలు ఆరోపణలు ఉన్నాయని, పారిశుద్ధ్యం పడకేస్తున్నదని విమర్శించారు. తేజ్ భరత్ కమిషనర్ గా బాధ్యతలు తీసుకోని నేపథ్యంలో పూర్వకాలంలో మాదిరి గ్రూప్ సర్వీస్ అధికారిని కాకుండా కుండా ఐఏఎస్ అధికారినే నియమించాలని కోరారు.

# కోడూరు మండలంలో మొబైల్ గాంబ్లింగ్ జోరు

### చితికి పోతున్న కొంతమంది బతుకులు

రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు మండలంలో భారీగా మొబైల్ గ్యాంబ్లింగ్ విచ్చలవిడిగా సాగుతుందని పట్టణంలో జోరగ ప్రచారంలో ఉంది. రెండు రోజుల క్రితం అనంతరాజుపేట ఎస్టి గ్రామ పరిధిలో మొబైల్ గ్యాంబ్లింగ్ ఆడుతున్న కొంతమందిని స్థానిక పోలీసులు పట్టుకున్నారు. అయితే అందులో పెద్ద పేకాటే జరిగిందని నగదు కూడా పెద్ద ఎత్తున దొరికిందని కూడా పట్టణంలో జోరుగా ఊపందుకుంది. రైల్వేకోడూరులో సెట్టిగుంట, అనంతరాజుపేట, రాఘవరాజుపురం, కేఆర్ కండ్రిక తదితర ప్రాంతాలలో ఉదయం 10 నుండి సాయంకాలం ఐదు గంటల వరకు పేకాట జరుగుతుందని దీనిని నియంత్రించే వారే లేరా అన్న ప్రచారం ప్రజల్లో సాగుతుంది. ముఖ్యంగా పేకాట ఆడుతున్న కొంతమంది ఆర్థికంగా చాలా వరకు దెబ్బతినిపోయి ఊర్లు వదిలి పారిపోయారు అని ప్రచారం మండలంలో ఈ మొబైల్ గ్యాంబ్లింగ్ పట్ల గట్టిగా పోలీసు ఉన్నత అధికారులు చొరవ చూపితే ఎంతో మంది బడా నేతలు పట్టుబడే అవకాశం మెండుగా ఉంది. ఇప్పటికైనా జిల్లా పోలీసు యంత్రాంగం రైల్వే కోడూరు లోని పైన తెలిపిన ప్రాంతాలలో దృష్టి సారిస్తే పేకాట నిందితులు దొరికే అవకాశం ఉంది.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### జిల్లా మలేరియా అధికారిణి మనోరమ



పులివెందుల మేజర్‌న్యూస్ :పులివెందుల పట్టణం ప్రాంతంలోని ఇస్లాంపురం, వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని చాగలేరు, తాళ్లపల్లె అరోగ్య కేంద్రం ల్యాబ్ ను జిల్లా మలేరియా అధికారిణి మనోరమ పరిశీలించారు. జిల్లా మలేరియా అధికారిణి మనోరమ మాట్లడుతూ మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోధకాలు, ఫైలేరియా, మెదడు వాపు వంటి వ్యాదులు దోమ కాటు కాటు వలన వస్తాయి అని జూలై 1వ తేదీ నుండి 31 వరకు నిర్వహించిన డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవములు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లలో అన్ని గ్రామాలలో నిర్వహించి, డెంగ్యూ వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ప్రజలకూ వివరించడం జరిగిదని, ప్రజల సహరిస్తే దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టవచ్చునని డ్రైడే కార్యక్రమము ప్రతి శుక్రవారం ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలు నిర్వహిస్తున్నారు అని శ్రీమతి. మనోరమ తెలియజేశారు. ఈ కార్యక్రమములో పులివెందుల వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్: ఖాజా మొద్దీన్, డాక్టర్ శాంతి కుమార్, డాక్టర్ ఆఫ్రిన్. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య సీనియర్ అసిస్టెంట్ నరేష్, సి.హెచ్.ఓ రెడ్డమ్మ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు ఉపయోగంలేని కేంద్ర బడ్జెట్

### బీజేపీ ప్రభుత్వానికి ఆర్థిక సమస్యలపై చిత్త శుద్ధి లేదు
### సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్



కడప సిటి మేజర్ న్యూస్: కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగం లేని బడ్జెట్ ను ప్రవేశ పెట్టిందని, దేశ ఆర్థిక సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఏమాత్రం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్ర శేఖర్ జిల్లా అన్నారు బుధవారం స్థానిక ఆపార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు కార్యదర్శి వర్గ సభ్యులు ఎ రామ్మోహన్ లు మాట్లాడారు పార్లమెంటులో జులై 23 ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పై ప్రెస్‌మీట్ నిర్వహించారు గత 23వ తేదీ కేంద్ర ఎన్.డి.ఏ. ప్రభుత్వం ఆర్థిక మంత్రివర్యులు నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన పూర్తి బడ్జెట్ అంకెల వెనుక, ప్రజల ప్రయోజనాలు లేవని వారు తెలిపారు. పరోక్ష పన్నులు ప్రజలపై పెంచారని, సంపన్నులకు, పేదలకు ఒకే పన్ను సరైంది కాదని, అప్పులు తెచ్చి ఆదాయాన్ని తెచ్చిపెట్టే రంగాల్లో ఖర్చు పెట్టకుండా దాటేసారని, లాభాల్లో ఉండే ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు కారు చౌకగా బి.హెచ్.ఎల్. లాంటి ఎన్నో ప్రభుత్వ సంస్థలను అప్పగిస్తున్నారన్నారు. పాలకులకు ప్రజల ఆర్థిక సమస్యల పరిష్కారంపై నిబద్ధత లేదన్నారు. దేశ లోని పేద, మధ్యతరగతి, వేతన జీవుల పక్షాన నిలిచి ఆలోచించే వామపక్ష మేధావులైన ఎం.పీ.లు పార్లమెంటులో బాగా తగ్గారన్నారు. బడ్జెట్లో దేశ హితులు, సంస్థలు చేసిన ఆర్థిక సర్వేలు పరిగణలోకి తీసుకోలేదని, ఉపాధి, ఉద్యోగ అవకాశాలపైన దృష్టి పెట్టలేదని, రోజు రోజుకు పెరుగుతున్న ప్రజల ఆహార వస్తువుల ధరలు అదుపు చేసే ప్రక్రియ లేదని, దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమాన తులను తగ్గించే చర్యలు మరిచారని, దేశంలోనే 100 మంది వద్ద దేశంలోనే 41 శాతం ప్రజల సంపద పోగై ఉంటే, వారి నుండి క్యాపిటల్ ప్రైవేట్ ఇన్వెస్ట్మెంట్ పెట్టించడంపై చాలా స్లో పద్ధతి అనుకరిస్తున్నారని, వారి వద్ద పోగైన సంపద విలాసాలకు ఖర్చు చేస్తున్నారని దానికి నిదర్శనం ముకేశ్ అంబానీ కుమారుని పెళ్లికి 5000 కోట్లు ఖర్చు పెట్టడమేనని ఎత్తిచూపారు. దేశ ద్రవ్యలోటు తగ్గించుకోవడానికి ప్రజలపై మోయలేని భారాలు వేస్తున్నారని వారు విమర్శించారు.

# ఆదిత్య కళాశాలలో ఘనంగా ఓరియంటేషన్ ప్రోగ్రాం



మదనపల్లె ,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం "బీటెక్" నూతన విద్యార్థులకు "ఓరియంటేషన్" ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో అంకితభావంతో మెలిగి ఇంజనీరింగ్ విద్యను అభ్యసించాలని,తల్లిదండ్రులను,గురువులను గౌరవించాలని మరియు ఇంజనీరింగ్ విద్య ఆవశ్యకతను వివరిస్తూ,ఈ సందర్భంగా నాక్ ఎం, "అటానమస్" హోదా రావడం గర్వకారణమన్నారు. ఇందులో భాగంగా నూతన విద్యార్థులకు స్వాగతం పలికారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సతీష్ బాబు ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ఇంటర్న్‌షిప్స్, ఆన్లైన్ కోర్సెస్,ఎన్పీటీఈఎల్ కోర్సెస్ చేయాలని కోరారు.కళాశాల డీన్ డాక్టర్ వి.వి.ఎన్.భాస్కర్ ప్రసంగిస్తూ ఇంజనీరింగ్ విద్య యొక్క ప్రాముఖ్యత మరియు వివిధ ఉద్యోగా వకాశాలు గురించి వివరించారు.హెచ్ అండ్ ఎస్ హెచ్ఓడి డాక్టర్ విజయ భాస్కర్ నాయుడు ఇంజనీరింగ్ విద్యలో ఉన్న సిలబస్, పరీక్ష విధానం గురించి విపులంగా వివరించారు.ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ మునిరత్నం తన ప్రసంగంలో నాణ్యమైన విద్యను ఎలా అభ్యసించాలో తెలిపారు.ఈ సందర్భంగా కాలేజీ "న్యూస్ లెటర్"-24ను ఆవిష్కరించారు. చివరగా కళాశాల కరస్పాండెంట్ ఆర్.రామ్మోహన్ రెడ్డి, ప్రెసిడెంట్ ఎం.నాగ మల్లారెడ్డి నూతన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగాల విద్యాధిపతులు, అధ్యాపకులు కళాశాల విద్యార్థులు పాల్గొని నూతన విద్యార్థులకు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# పేదరికం లేని సమాజమే చంద్రబాబు లక్ష్యం

**టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి**



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: పేదరికం లేని సమాజమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కడప నగరంలో బుధ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణంలో పేద ప్రజలు ఇబ్బంది పడకూడదన్నారు. బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే కీలక మైన 5 ఫైళ్ల పై సంతకం చేశారని తెలి పారు. వేలాది మంది నిరోద్యోగులు, రైతులు, యువతకు పెదలకు లబ్ది చేకూ రిందన్నారు.హౌసింగ్ ఫర్ అల్ అనే నినా దంతో చంద్రబాబు ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. లక్షల ఎకరాలు దోచుకోవడానికి వైసీపీ నేతలకు భూమి ఉందని పేదవాడికి రెండు సెంట్లు ఇవ్వడానికి నాడు భూమి లేదన్నారు.నేడు చంద్రబాబు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు పేదలకు ఇస్తున్నారని తెలిపారు. సొంత స్థలం ఉండి కూడా ఇళ్ల నిర్మించుకోలేని మధ్య తరగతి వారికి కోసం రాష్ట్ర ప్రభుత్వం 4 లక్షలు ఇంటి నిర్మాణానికి సహా యం అందించనున్నారు. గత ప్రభుత్వంలో పూర్తి చేయకుండా నిలపేసిన ఇళ్లను కు చంద్రబాబు గారి ప్రభుత్వం పూర్తి చేయనుందన్నారు..ఇళ్ల నిర్మాణం లో పెద ప్రజలు ఇబ్బందులు పడకూడదు అనే ఉద్దేశంతో చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. అలాగే జర్నలిస్టులకు కూడాఎన్డీఏ ప్రభు త్వం ఇళ్ళు నిర్మించానుందని వెల్లడించారు.

## రాజంపేట డీఎస్పీగా కె. ప్రకాష్ బాబు



రాజంపేట, మేజర్‌న్యూస్: రాజం పేట ఎస్ డిపిఓ కె. ప్రకాష్ బాబును ని యమిస్తూ రాష్ట్ర డిజిపి సి. హెచ్. ద్వారకా తిరుమల రావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన ప్రస్తుతం విజయ వాడ దిశ ఉమెన్స్ పోలీసు స్టేషను డీఎస్పీ గా పనిచేస్తున్నారు. ప్రస్తుతం రాజంపేట లో ఉన్న ఎస్ డిపిఓ వివిన్ కె.చైతన్యను డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం నిన్న ఆదేశాలు జారీ చేసింది. ఈయన తాడిపత్రిలో వైసీపీకి అను కూలంగా పనిచేశారని ఆరోపణలు ఉన్నాయి.

## విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ



కెవిపల్లి, మేజర్‌న్యూస్: కె.వి పల్లి మండలంలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మరియు రెం డవ సంవత్సరం విద్యార్థులకు అన్ని సబ్జెక్టులకు సరిపడే పాఠ్య పుస్తకాలను ప్రభుత్వం కళాశాలకు అందజేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం చెన్నకేశవులు మీడియా సమావేశంలో తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ ఆంజనేయులు, అధ్యాపకులు డాక్టర్ రమాదేవి, శేఖర్, అన్నపూర్ణ ,హరినాథ్, సయ్యద్ భాష, రామకృష్ణ, షకీల్ అహ్మద్, కొండయ్య, నాగరాజ, నాగేంద్ర, నాగరాజ నాయక్, భారతి, తనూజ మొదలగువారు పాఠ్యపుస్తకాలను విద్యా ర్థులకు అందచేశారు. ప్రిన్సిపాల్ చెన్నకేశవులు మాట్లాడుతూ విద్యార్థులు పుస్త కాలను సద్వినియోగం చేసుకొని గతసంవత్సరం మాదిరిగా రాబోయే పబ్లిక్ పరీక్షలలో వందశాతం ఫలితాలు సాధించాలని కోరారు. గురుకుల విద్యా ర్థులకు ఉచితపుస్తకాలు పంపినందుకు ప్రిన్సిపాల్, విద్యార్థులు హర్షం, ఆనం దం వ్యక్తం చేశారు.

# బిటెక్ విద్యార్థి ఉరి వేసుకుని ఆత్మహత్య

మొదటి పేజీ తరువాయి

అర్థమయ్యేలా చెప్పడం లేదని ఇక నేను అక్కడ చదవలేనట్లు సెల్ఫోన్లో తల్లిదండ్రులకు ధైర్యం చెప్పిన తరువాత మళ్లీ మాట్లాడుతానని ఫోన్ పెట్టేశాడు. ఇంతలో ఏమాలోచించాడో ఏమో క్షణికావేశంలో రోడ్డు పక్కన ఉన్న చింత చెట్టుకు తాడుతో ఉరి వేసుకుని మృతి చెందాడు. ఉదయాన్నే గమనించిన స్థానికులు మదనపల్లె తాలూకా పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించి మృతుడి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె సర్వజన బోధనాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ శేఖర్ తెలిపారు.

## ఓపెన్ ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం గుంటూరు వారి ఆదేశాల మేరకు 2024- 25 సంవత్సరం లో ఇంటర్ కోర్సులో చేరదలచిన వారికి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని ప్రభుత్వ జూనియర్ కళాశాలల కోఆర్డినేటర్ చెప్పాలి రాజారావు తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పదవ తరగతి పాస్ అయి 15 సంవత్సరాలు నిండిన విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తులు చేసుకొనవచ్చునునని అన్నారు. కడప నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర) అఫ్లియేట్ జరుగుతున్న విమా కళాశాల యందు గ్రూపులు ఎంపీసీ, బైపీసీ,హెచ్ఇసి సీఈసీ , ఇంగ్లీష్ మీడియం మరియు తెలుగు మీడియం చేరదలిసిన వారు కళా శాల కార్యాలయం నందు సంప్రదించవలసినదిగా తెలపడం అనేది మిగతా వివరములకు కోఆర్డినేటర్ ఫోన్ 9182099672 సంప్రదించవలసినదిగా తెలపడమైనదన్నారు.

## బోనాలలో స్మశానానికి భూమిని పరిష్కరించిన తహసీల్దారు



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని బో నాల గ్రామంలో సుమారు 100 సంవత్సరాలుగా పరి ష్కారంకానీ స్మశాన వాటిక సమస్యను బుధవారం పరి ష్కరించి స్మశాన స్థలమునకు హద్దులు ఏర్పాటు చేసి హె చ్చరిక బోర్డు ఏర్పాటు చేశా మని డిప్యూటీ ఎమ్మార్వో త్రిభువన్ రెడ్డి అన్నారు. త్రిభువన్ రెడ్డి మాట్లాడుతూ స్మశాన వాటికి సంబంధించి 207/1 మరియు207/2 ఈ భూమిని బోనాల గ్రామ స్మశానమునకు కేటాయించామని ఈ స్థలాన్ని ఎవరైనా ఆక్రమించిన చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని ఆ గ్రామస్థులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్, పార్వతి,రెవెన్యూ ఇన్స్పెక్టర్, సురేం ద్రనాథ్, వీఆర్వో,మునయ్య, సచివాలయం సర్వేయర్,ఆర్.ఐ.లు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు

మొదటి పేజీ తరువాయి

పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు పూర్వాపరాలను విచారించిన మదనపల్లె రెండవ ఏడిజే న్యాయమూర్తి బందెల అబ్రహం నేరం రుజువు కావడంతో నిందితుడు వంకర సుబ్రహ్మణ్యం కు జీవిత ఖైదు, మరొక వ్యక్తిపై హత్యాయత్నానికి పాల్పడి నందుకు మరో ఏడేళ్ల జైలు, రూ. నాలుగు వేల రూపాయల అపరాధం విధిస్తూ మదనపల్లె రెండవ జిల్లా జడ్జి కోర్టు న్యాయమూర్తి బందెల అబ్రహం సంచలన తీర్పు చెప్పారు. నిందితున్ని మదనపల్లె రెండవ పట్టణ ఏ ఎస్ ఐ రమణ, హెడ్ కానిస్టేబుల్ రామమూర్తి, కోర్టు కానిస్టేబుల్ రుసేంద్ర, నరసింహులు నిందితున్ని స్థానిక సబ్ జైలుకు తరలించారు.

# అసంపూర్తిగా అంజన్న ఆలయం

మొదటి పేజీ తరువాయి

పునరుద్ధరణ పనుల నిమిత్తం 2021 అక్టోబర్ నెలలో గుడి తలుపులు మూసేసారు. ప్రత్యామ్నాయంగా భక్తులు వీరాంజనేయ స్వామి వారిని దర్శిం చేందుకు ఆలయ ఆవరణంలోనే మరో ప్రదేశంలో టేకు చెక్కతో తయారుచేసి న స్వామి ప్రతిమను నెలకొల్పారు. మూడేళ్లు గడుస్తున్నా ఆలయం అసంపూర్తి గా ఉంది. ఈ ఏడాది శ్రావణ మాసోత్సవాల నాటికి ఆలయ నిర్మాణం పూర్తవు తుందని అటు అధికారులు ఇటు భక్తులు అంచనా వేశారు. కానీ అది సాధ్యప డలేదు. పూర్తిస్థాయి నిర్మాణం నోచుకోవాలంటే ఇంకా ఏడాది సమయం పట్టే అవకాశం ఉన్నట్లు పలువురు సూచనప్రాయంగా అభిప్రాయపడుతున్నారు. ఈ నెల ఐదవ తేదీ నుంచి శ్రావణమాసం ప్రారంభం కానుంది. ఇదే నెల పదవ తేదీనతొలి శనివారం రానుంది. ఈ మహోత్సవాలుకు సంబంధించి గోడ పత్రాలను కూడా అధికారులు విడుదల చేశారు. కానీ మునుపటి వీరాం జనేయ స్వామి వారికి అభిషేకాలు, ఆకు పూజలు నిర్వహించనున్నారు. గత ప్రభుత్వం లో ఆలయానికి సంబంధించిన పనులు అధికారుల అలసత్వమో నిర్లక్ష్యమో కానీ అసంపూర్తిగా ఉండడం పట్ల భక్తులు నిరుత్సాహానికి గురవు తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అధికార బాధ్యతలు చేపట్టారు. వీలై నంత త్వరలో వీరాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం పూర్తి చేయాల్సిన బాధ్య త ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పై ఉంది. ఆ దిశగా అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని భక్తులు కోరుతున్నారు.

## అన్న క్యాంటీన్ నిర్మాణ పనులు పరిశీలన



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందులలో ఏర్పాటు చేయ బోతున్న అన్న క్యాంటీన్ నిర్మాణ పనులను బుధవారం మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి పరిశీలిం చారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పులి వెందుల పట్టణ పరిధిలో ఏర్పాటు చేయబోతున్న అన్న క్యాంటీన్ నిర్మాణ పనుల నాణ్యతను తనిఖీ చేసి పలు సం బంధిత కాంట్రాక్టర్లకు సూచనలు సలహాలు అందించారు. అతి తొందరలోనే పేద ప్రజలకు అన్న క్యాంటీన్ ద్వారా తక్కువ మొత్తానికే అన్న క్యాంటీన్ ద్వారా కడుపు నింపే ప్రయత్నాలు ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ డి. ఈ.చిదానంద రెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధికి కౌన్సిలర్లు సహకరించాలి

మొదటి పేజీ తరువాయి

పొద్దుటూరులో పలు అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోకుండా తీసుకో కుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అతనిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వరదరా రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. టిపిఓ పైన ఒక నివేదిక తయారుచేసి తనకు ఇస్తే అతని అతనిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే పట్టణంలోని పలు సమస్యలపై కౌన్సిల్ సమావేశంలో చర్చించారు. 19వ వార్డులో స్మార్ట్ స్ట్రీట్ పనులు నాసిరకంగా చేశారని వార్డు కౌన్సిలర్ మునీర్ ఆరోపించగా, పలు చోట్ల కొక్కుల వలన ఫుట్ పాత్ కుచించి కుపోయాయని మరమ్మతులు చేస్తామని అధికారులు సమాధాన మిచ్చారు.

## ఆర్కిటెక్చర్ వైవియు వీసీల భేటీ



కడప వైవీయూ, మేజర్‌న్యూస్: యోగి వే మన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కే. కృష్ణారెడ్డి, డాక్టర్ వైయ స్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఆచార్య జి.విశ్వనాథ కుమార్ భే టీ అయ్యారు. బుధ వా రం విసి ఆచార్య విశ్వనాథ కుమార్ తొలిసారిగా యోగి వేమన విశ్వవిద్యా లయాన్ని సందర్శించారు. ఇరువురు వీసీలు కలిసి విశ్వవిద్యాలయాల అభి వృద్ధి గురించి పలు విషయాలు చర్చించారు. విశ్వవిద్యాలయ ప్రగతి గురించి అడిగి తెలుసుకున్నారు. వీరితోపాటు వైవియు కుల సచివులు ఆచార్య ఎస్ రఘునాథరెడ్డి, ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ కుల సచివులు రాజేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉమ్మడి వనరుల పరిరక్షణ మనందరి బాధ్యత



తొండూరు, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఉమ్మడి వనరులను పరిరక్షించి వాటిని అభివృద్ధి పరుచుకోవడం ప్రతి ఒక్క పౌరుడుని బాధ్యతని జిల్లా క్లస్టర్ కోఆర్డినేటర్ జి.లావణ్య పేర్కొన్నారు. బుధవారం తొండూరు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యక్రమంలో అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో లావణ్య ఈసీ జనార్దన్ రెడ్డి వారు మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి వాటిని అభివృద్ధి చేసి గ్రామంలోని పౌరులందరికీ హక్కు కల్పించేలాగున కొండలు గుట్టలు బంజరు భూములు వాగులు, వంకలు, పచ్చిక బయలు స్మశానవాటికలు మొదలైన వాటిని గ్రామస్తులు అందరికీ సమాన హక్కులు కల్పించేలాగున ఈ సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. ఉమ్మడి వనరులు ఏ ఒక్కరి సొంతం కావు ఇవి ఊరందరి ఆస్తులు అని వీటిని కాపాడుకునే బాధ్యత మన అందరిదీ దీనివలన గ్రామీణ ప్రజలకు వంట చెరుకు పశువులకు మేత తేనె అడవి పనులు ఆకు, ఎరువులు, మందు మొక్కలు పొరకలు మొదలైన వనరులన్నీ ఈ ఉమ్మడి వనరులను కాపాడడం ద్వారా లభిస్తాయి అంతేకాకుండా భూగర్భ జల వనరులు అభివృద్ధి చెందుతాయి వర్షాలు ఎక్కువ పడడంతో పాటు మట్టిలో తేమ శాతం పెరుగుతుంది కాబట్టి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలందరూ కాపాడుకొని భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత మనందరి కర్తవమని ఈ సందర్భంగా వారు తెలియజేశార్ను ఈ కార్యక్రమంలో మండల ఉమ్మడి వనరుల అభివృద్ధి సమితి సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయండి : కలెక్టర్



కడప కలెక్టరేట్, మేజర్ న్యూస్: 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక లను పండుగ వాతావరణంలో నిర్వ హించేందుకు ఎటువంటి లోటు పాట్లు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి జిల్లా అధికారులను ఆదేశించారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (గ్రీవిన్స్) హాలులో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు చేయాల్సిన ముందస్తు ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో గంగాధర్ గౌడ్, ఏఎస్పీ సుధాకర్‌లతో కలసి అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ శివశంకర్‌లోతేటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఈ నెల 15న స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకల్లో జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను, వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతి నిధులు, స్వాతంత్ర సమర యోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిథులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరైన వారికి తాగునీటిని సరఫరా, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని కడప ఇన్‌చార్జ్ మునిసిపల్ కమీషనర్ రాకేష్‌ను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించి జిల్లాలో సాధించిన ప్రగతిని చాటిచెప్పేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాళ్ళను ఏర్పాటు చేయాలని డిఆర్డీఏ, డ్వామా, హార్టికల్చర్, ఏపీఎంఐపీ, జల వనరుల శాఖ, వ్యవసాయం, ఎస్సీ కార్పొరేషన్, తదితర శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉదయం పెరేడ్ మైదానంలో, సాంస్కృతిక కార్యాక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండువగా సాగేలా సంసిద్ధం చేయాలని డీఈవోను ఆదేశించారు. పెరేడ్ మైదానంలో రంగు కాగితాలు, పూల అలంకరణతో శోభాయ మానంగా తీర్చిదిద్దాల న్నారు. ఆయా శాఖల్లో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ అధికారులు, సిబ్బంది, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేయడానికి సంబంధిత ప్రతిపాదిత జాబితాను నిర్ణీత గడువు లోపు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కడప ఇంచార్జి ఆర్డీవో వెంకటపతి సిపివో వెంకటరావు, జడ్పి సీఈఓ సుధాకర్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, డీఎంహెచ్ డా. నాగరాజు, వ్యవ సాయ శాఖ జేడీ నాగేశ్వ రరావు, డి టిసి మీరా ప్రసాద్, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోపవరం బద్వేల్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్



గోపవరం, మేజర్‌న్యూస్ : మైదుకూరు అర్బన్, రూరల్, బద్వేలు అర్బన్, రూరల్, గోపవరం, పోరుమామిళ్ల, ఖాజీపేట పోలీస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు మైదుకూరు డి.ఎస్.పి కార్యాలయం, మైదుకూరు అర్బన్, రూరల్, బద్వేలు అర్బన్, రూరల్ సర్కిల్ కార్యాలయం, గోపవరం, పోరుమామిళ్ల, ఖాజీపేట పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. జిల్లా ఎస్.పి పోలీస్ స్టేషన్లలో రికార్డులు పరిశీలించారు.నూతనంగా అమలులోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత (బి.ఎన్.ఎస్) పై అవగాహన పెంపొందించుకోవాలని పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్.పి సూచించారు. ఫిర్యాదు దారులతో గౌరవంగా మాట్లాడి, వారి యొక్క సమస్యను అడిగి తెలుసు కోవాలన్నారు.అత్యధిక ప్రాధాన్యతతో త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు. బహిరంగ మద్యపానం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చోరీలు జరగకుండా పోలీస్ గస్తీ ముమ్మరం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్.పి వెంట మైదుకూరు డి.ఎస్పీ వెంకటేశులు, మైదుకూరు రూరల్ సి.ఐ శ్రీనాథ రెడ్డి, బద్వేలు అర్బన్ సి.ఐ యుగంధర్, పోరుమామిళ్ల సి.ఐ చిరంజీవి, ఖాజీపేట సి.ఐ రామాంజులు, మైదుకూరు అర్బన్ ఎస్.ఐ గణమద్దిలేటి, గోపవరం ఎస్.ఐ రవికుమార్, సిబ్బంది ఉన్నారు.

# కాలుష్య కోరల్లో ఆర్టీపీపీ పరిసర గ్రామాలు



యర్రగుంట్ల మేజర్‌న్యూస్: మండలంలోని డాక్టర్ ఎంవిఆర్ ఆర్‌టిపిపి నుండి వెలువడే దుమ్ము దూళి నుంచి చుట్టూ ప్రక్కల గ్రామ ప్రజలను పంట పొలాలను కాపాడాలని బుధవారం ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పొన్నా శివ య్య డిమాండ్ చేశారు. ఆర్టీపీపీ వల్ల వెదజల్లే దుమ్ము, ధూళి విపరీతంగా వస్తోందని, దీంతో ఇబ్బందులు పడుతున్నామని, దీని నుంచి కాపాడాలని కలమల్ల, కృష్ణానగర్, మేకల బాలయ్య పల్లె, చిన్నదండ్లూరు గ్రామాల ప్రజలు పేర్కొన్నారు. ఏపీ జెన్కో యాజమాన్యానికి ఎన్నోసార్లు వినతి పత్రాలతో విన్నవించుకున్న నిమ్మకు నీరు ఎక్కినట్టుగా ఉన్నారని, ఎండాకాలం, గాలికాలం ఆర్టీపీపీ నుంచి వచ్చే దుమ్ము, ధూళి నుంచి కాపాడండి అన్నారు. లేకుంటే ఆర్&ఆర్ ప్యాకేజీ కింద పునరావాసాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. స్టేజ్ 1 ఆర్టీపీపీలో మరమ్మతుల నిర్వహణ లో లోపం వల్లే దుమ్ము, ధూళి విపరీతంగా వస్తోందని, దీంతో ఇబ్బందులు పడుతున్నామని, దీని నుంచి కాపాడాలని అన్నారు.


# హైలెవల్ వంతెనను పరిశీలించిన విజిలెన్స్ అధికారులు



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక పాపాగ్నీ నది మీదుగా వేంపల్లె - అలిరెడ్డిపల్లి మార్గ మధ్యలో రూ. 32.96 కోట్ల వ్యయంతో నిర్మించిన హైలెవల్ వంతెనను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు పరిశీలించారు. బుధవారం కడప క్వాలిటీ కంట్రోల్ ఈఈ సూర్యచంద్రారెడ్డి ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు వంతెన నాణ్యతను తనిఖీ చేశారు. ఇసుక లారీలను హైలెవల్ వంతెన పైన ఉంచి నాణ్యతను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా అలిరెడ్డిపల్లి, తువ్వపల్లె గ్రామ ప్రజలు వంతెన లేక వర్షాలు పడినప్పుడు చాలా ఇబ్బందులు పడేవారు. ఈ హైలెవల్ వంతెన పూర్తి కావడంతో అలిరెడ్డిపల్లి, తువ్వపల్లె గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిఇఇలు గురివిరెడ్డి, సుధాకర్ రెడ్డి, ఏఇఇలు గణేష్ రెడ్డి, దినేష్ రెడ్డి, మునిరెడ్డి, నాగేంద్ర, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలి

## నిరాశలో నిరుద్యోగులు,పేద ప్రజలు
## ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్



కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్: అధికారంలోకి రాక ముందుఎన్ని కల మేనిఫెస్టోలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన సంక్షేమ పథకాలు 50 రోజులు అవుతున్న అమలుకు నోచుకోలేదని ప్రముఖ సంఘ సేవకులు, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ సలావుద్దీన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సున్న మహిళలకు నెలకు రు.1500లు నేరుగా తమ అకౌంట్లో జమ చేస్తామని ఇంతవరకు చేయలేదని చెప్పారు రాష్ట్రంలోఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం 50 ఏళ్ళు నుండి బిసి వృద్ధ్యాప పెన్షన్, యువతకు నిరుద్యోగ భృతి అన్నారని అధికారంలోకి వచ్చి నేటి తో 50 రోజులవుతున్న ఆ ఊసే లేదని విమర్శించారు సంక్షేమ పథకాలు త్వరలో అమలు చేస్తారని పేద ప్రజలు ఎదురు చూపులు చూస్తున్నారన్నారని వెంటనే ఇచ్చిన హామీ ప్రకారం అమలు చేస్తారా.. లేకుంటే వాయిదాల మీద వాయిదాలు వేస్తారో చూద్దామని సవాల్ విసిరారు. ఇలాగే జరిగితే కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తెలిపి ఆందో ళనలు, పోరాటాలు చేయాల్సివుంటుందని హెచ్చరించారు.

# పట్టణ అభివృద్దే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేద్దాం

## కౌన్సిలర్లకు చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి పిలుపు



మదనపల్లె, మేజర్‌న్యూస్ : పట్టణంలో పారిశుద్యానికి ప్రాధాన్యతనిస్తూ మురుగునీటి కాలువల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని మునిసిపల్ ఛైర్పర్సన్ మనుజారెడ్డి స్పష్టం చేశారు. మదనపల్లి మునిసిపల్ ఛైర్పర్సన్ మనుజా రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ కౌన్సిలర్లు తమ వార్డులో పర్య టించి సమస్యలను కౌన్సిల్ దృష్టికి తెస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు.కౌన్సిల్ సాధారణ సమావేశం అజెండాలో మొత్తం 55 అంశాలు ఉండగా 17 అం శాన్ని డీసెంట్ చేస్తూ మిగిలిన అజెండాను ఏకగ్రీవంగా అమోదించారు.పట్టణ నడిబొడ్డున వున్న బహుదాను శుభ్రపర్చడంతోపాటు కాలువల్లో పూడికతీత కార్యక్రమాలు జరిగాయని గుర్తు చేశారు. మునిసిపల్ జనరల్ ఫండ్స్‌లో కోట్ల రూపాయిలతో కాలువలు నిర్మాణం చేయడంపైన టిడిపి కౌన్సిలర్ తులసి అభ్యంతరం తెలిపారు.తమ వార్డులో తాగునీరు,డ్రైనేజీ నీళ్లలో కలుస్తున్నాయిని గతంలోనే చెప్పిన ఇప్పటి వరకు పరిష్కారం కాలేదన్నారు.వార్డులో చెత్త బండి వచ్చిన నిలబడ కుండా వెళ్ళిపోతోందని దీంతో మేడపైన వున్న వాళ్ళు,ఇంటి లోపల వున్న వాళ్ళు చెత్తను బండిలో వెయ్యలేని పరిస్థితి నెలకొందన్నారు. చైర్మన్ స్పందిస్తూ వెంటనే సమస్య పరిష్కరించాలని అదేశించారు.కౌన్సిలర్ నాగార్జున బాబు మాట్లాడుతూ రెడ్డిస్ కాలనీలో సుదీర్ఘ కాలంగా రోడ్లు,కల్వర్ట్ సమస్య ఉందన్నారు.కౌన్సిలర్ ఫర్జానా మాట్లాడుతూ వార్డుల్లో పెద్ద మొత్తంలో పనులే కాకుండా చిన్న సమస్యలు పూర్తి చేయాలని కోరారు.వైస్ చైర్మన్ నూర్ అజాం మాట్లాడుతూ లక్షలాది రూపాయలు వెచ్చించి బహుదాను శుభ్రం చెయించినా తిరిగి ఫుట్ పాత్ వ్యాపారులు రాత్రి,పగలు అనే తేడా లేకుండా వ్యర్థాలు వేస్తున్నారని కావున ప్రధాన మార్గాల్లో బ్రిడ్జిల వద్ద అడ్డంగా బోర్డులు ఏర్పాటు చేసి అరికట్టాలని కోరారు.పట్టణంలోని 35 వార్డుల్లో కుక్కల బెడద అధికంగా ఉందని,తద్వారా పిల్లలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. దీని పై ఛైర్పర్సన్ స్పందిస్తు పట్టణ బ్యూటిఫికెషన్లలో భాగంగా బ్రిడ్జిల వద్ద అభివృద్ధి పనులను చేపడతామన్నారు.అలాగే బెంగుళూరు రోడ్డు మరియు సిటియం రోడ్డు,అంబేద్కర్ సర్కిల్ వద్ద ప్రధాన మురుగునీటి కాలువలు నిర్మిస్తామన్నారు. కౌన్సిలర్ ముబీనా సలీం మాట్లాడుతూ వార్డులో నిర్మాణం చేస్తున్న ఆసుపత్రి భవణానికి నాసిరకం మెటీరియల్ వాడుతున్నారని, దీనిపై అధికారులు పర్యవేక్షణ వుందా అని ప్రశ్నించారు.ప్రజలు అనారోగ్యంతో ఆసుపత్రి కి వచ్చే సమయంలో ఏదేని ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదని నిలదీశారు.అలాగే వార్డులో ఆర్.ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నారు.పెన్షన్లు పంపిణి లో కౌన్సిలర్లు ప్రమేయం లేకుండా ఇతరులు ఇవ్వడం పైన స్పష్టత ఇవ్వాలని కోరారు.తమకు ఇంకా 18 నెలలు పదవి కాలం ఉందని గుర్తు చేశారు. కౌన్సిలర్ ఖాజా మాట్లాడుతూ లక్షలు రూపాయలు విలువైన వాహనాలు తుక్కు క్రింద నామమాత్రపు ధరకు వేలం వేయడాన్ని ఆక్షేపించారు.ఇందులో ట్రాక్టర్లు,మిని జేసిబి, ఆటో,వాటర్ ట్యాంకర్లు వున్నాయిని వీటిపై పునః సమీక్షించి మరో సారి వేలం వేయాలని కోరారు.దింతో ఈ అంశాన్ని డీసెంట్ చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులు, మునిసిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అసైన్డ్ భూముల అక్రమాలపై విచారణ చేపట్టండి

## రాజంపేట సబ్ కలెక్టర్‌కు పోతుగుంట వినతి

రాజంపేట, మేజర్‌న్యూస్ : రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయ పరిధిలో ఉన్నటువంటి రాజంపేట, నందలూరు పుల్లంపేట, పెనగలూరు, రైల్వే కోడూరు ఓబులవారిపల్లి, సుండుపల్లి వీరబల్లి ఒంటిమిట్ట సిద్ధవటం నందలూరు మండలాల్లోనీ తాహసిల్దార్ కార్యాలయాల్లో పని చేస్తున్నటువంటి రెవెన్యూ అధికారులు వైకాపా నాయకులకు తలలొగ్గి రికార్డులను తారుమారు చేసి ప్రభుత్వ భూములను, అసైన్మెంట్ భూములను వారికి కట్టబెట్టారని, దీంతో అర్హులైన పేదలకు తీవ్ర అన్యాయం జరిగిందని వెంటనే మండల తాహసిల్దార్ కార్యాలయంలో ఉన్నటువంటి ఇప్పటివరకు 8 విడతలుగా జరిగిన అసైన్డ్ భూముల పంపిణీ రిజిస్టర్లను, వన్ బి, అడంగలను ఇతర రికార్డులను ప్రొఫార్మా వన్ , ఆర్ఎస్ ఆర్ రిజిస్టర్ లతో పోల్చి చూసి పకడ్బందీగా విచారణ చేపడితే అనేక అక్రమాలు వెలుగులోకి వస్తాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జి పోతుగుంట రమేష్ నాయుడు ఈరోజు రాజంపేట సబ్ కలెక్టర్ వైకోమ్ నిధియా దేవికి వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా భూ అక్రమాలపై ఇటీవల పత్రికల్లో వెలువడిన క్లిప్పింగులను ఆ వినతి పత్రానికి జోడించి సబ్ కలెక్టర్కు అందజేసి విచారణ చేపట్టాలని విన్నవించారు. ప్రొఫార్మా వన్ రిజిస్టర్ జిల్లా కార్యాలయంతో పోల్చి చూస్తే రాజంపేట రెవిన్యూ డివిజన్‌లోని అన్ని మండలాల్లో భూముల అవకతవకులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. రాజంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని ముఖ్యంగా రాజంపేట పుల్లంపేట పెనగలూరు నందలూరు ఒంటిమిట్ట సిద్ధవటం మండలాల్లో అధికంగా ప్రభుత్వ భూములను అటవీ శాఖ భూములను విచ్చలవిడిగా ఆక్రమించుకొని కొద్దిమంది అమ్ముకొని వ్యాపారం చేస్తున్నారు వారందరి పైన సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా ఉన్నది అలాగే చెత్త సేకరణ చాలా ఘోరంగా ఉన్నది దీనిపైన సంబంధిత కమిషనర్‌కు ఆదేశాలిచ్చి రాజంపేట మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉండేటట్టు చూడాలని,రాజంపేట డివిజన్లో ఇసుక క్వారీలు లేని కారణంగా గత రెండు నెలల నుండి కార్మికులకు పని లేక రోజు కూలీలు చాలా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారనీ, ప్రభుత్వం వెంటనే స్పందించి ఇసుక క్వారీలకు అనుమతి ఇవ్వాలని,



రాజంపేట టౌన్‌లో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉన్నది అందరూ షాపులు వాళ్ళ ముందుకు వచ్చి రోడ్డున ఆక్రమించుకొని చిరు వ్యాపారాలు చేసే వాళ్ళు కూడా రోడ్ల మీదే బండలు పెట్టి వాహనదారులకు పాదాచారులకు చాలా ఇబ్బందిగా ఉందనీ, పోలీస్ శాఖ వారు కూడా ట్రాఫిక్ వీలైనంతవరకు క్రమబద్ధీకరించాలని, రాజంపేట రైల్వే అండర్ బ్రిడ్జి గత అనేక సంవత్సరాలుగా రెవెన్యూ సమస్యలతో పెండింగ్ ఉన్నదనీ ,కావున దీనిపై దృష్టి ఉంచి ఆ సమస్య త్వరగా పూర్తవుతుందనీ,అటు వైపు ఉన్న కళాశాలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులకు అటువైపు ప్రజలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందనీ,కావున మీరు దీనిని త్వరగా పూర్తి చేయగలరని ఆశిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ బిజెపి బృందం చెప్పిన సమస్యలను సానుకూలంగా విని చక్కగా స్పందించారు. త్వరలోనే అన్ని పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శులు జీకే నాగరాజు, వివి రమణ బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి హరిప్రసాద్, బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్, బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో అంతర్జాతీయ ఖ్యాతి

## ఎమ్మెల్యే అరవ శ్రీధర్, సాయివికాస్ రెడ్డి




రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : క్రీడలతో విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి సంపాదించుకోవచ్చని రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రాష్ట్ర తెలుగు యువత నాయకులు ముక్క సాయి వికాస్ రెడ్డి అన్నారు బుధవారం రైల్వే కోడూరు పట్టణంలోని గౌరీ శంకర్ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ద్వారా రైల్వే కోడూరు ఎస్ పీ కే స్పోర్ట్స్ అకాడమీ నుంచి విద్యార్థులు క్రీడలలో పాల్గొని ఉన్నత ప్రశంసాపత్రాలతో విజయం సాధించారని ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్క సాయి వికాస్ రెడ్డి జనసేన నాయకులు టీ నాగేంద్ర లో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్తిస్థాయిలో విద్యార్థులు క్రీడలతో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అదేవిధంగా వివిధ రకాల ఉద్యోగాలకు క్రీడలు దోహదపడతాయని బాల్య దశ నుంచే విద్యార్థులు పూర్తిస్థాయిలో క్రీడలు పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ ఎస్ వి కే స్పోర్ట్స్ మాస్టర్ శివాజీ కొండేటి వెంకటరమణ కోక్కంటి మహేష్, భూమి రెడ్డి, గౌరీ శంకర్ పాఠశాల అధినేత గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు అనంతరం ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ను, ముక్క సాయి వికాస్ రెడ్డిని పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# మొదటి రోజే వంద శాతం పెన్షన్ పంపిణీ చేయాలి: కమీషనర్

యర్రగుంట్ల మేజర్‌న్యూస్ : నగర పంచాయతీ పరిధిలోని పెన్షన్ ల పంపిణీకి సంబంధించి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని, బుధవారం మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మున్సిపల్ పరిధిలోని 20 వార్డులలో వృద్ధాప్య వితంతు వికలాంగుల పెన్షన్ లు3678 మందికి 175 క్లస్టర్లు ఏర్పాటు చేశామన్నారు సుమారు రూ.1కోటి 58 లక్షలు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు ఆయా వార్డులలో పనిచేస్తున్న సచివాలయ ఉద్యోగులు అందరూ వారికి కేటాయించిన ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి పెన్షన్‌లు పంపిణీ చేయాలని సూచించారు. 1వ తేదీ ఉదయం 6 గంటల నుంచి మొదలుకొని మొదటి రోజునే వంద శాతం పెన్షన్ లు పంపిణీ చేయాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. పెన్షన్ ల పంపిణీలో ఎటువంటి అలసత్వం వహించకుండా, అవకతవకులు చోటుచేసుకోకుండా ఆయా అడ్మిన్ సెక్రటరీలు పర్యవేక్షణ చేయాల్సి ఉందని అయన తెలియజేశారు.

# కడప జిల్లాలో ఉక్కుపరిశ్రమ నిర్మించాలి

## పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ డిమాండ్

పులివెందుల, మేజర్‌న్యూస్ : పిఆర్ఎస్ వైఎఫ్ ఆధ్వర్యంలో పులివెందుల ఆర్డీవో బికే వెంకటేశులుకి వినతి పత్రం అందజేశారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను నిర్మించి, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించి వలసలను కరువును నివారించాలని నూతన ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,బుధవారం నాడు పులివెందుల పట్టణంలోని స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వెంకటేశులుకి, ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం(పిఆర్ఎస్ వైఎఫ్) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పులివెందుల ఆర్డీవో వెంకటేశులు స్పందిస్తూ, ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి కృషిచేసి నిరుద్యోగ,యువతీ యువకులకు ఉపాధి కల్పనకు తోడ్పాటు ఇస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ మాట్లాడుతూ. రాయలసీమ ప్రాంతం కరువు, వలసలు,రైతుల ఆత్మహత్యలకు నిలయం. ఇలాంటి రాయలసీమ ప్రాంతంలోని కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను స్థాపించి,ఈ సమస్యలన్నింటిని పరిష్కరించాలని గత కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో సెక్షన్ 8(11) పొందుపరచి పార్లమెంటు సాక్షిగా ప్రకటించడం జరిగింది. 2014 ఎన్నికల ప్రచారం సందర్భంగా మేము కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సర కాలంలో కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను పూర్తి చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని నేటి మన దేశ ప్రధాని నరేంద్ర మోది గారు తిరుపతిలో వెంకన్న సాక్షిగా హామీ ఇవ్వడం జరిగినది. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోది సర్కార్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తరుణంలో కడప జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో జాయింట్ యాక్షన్గా పలు రకాల ఉద్యమాలు, ఆందోళనలు, రిలే నిరాహార దీక్షలు, ఆమరణ నిరాహార దీక్షలు చేయడం జరిగిందన్నారు.ఈ విశాల ఉక్కు ఉద్యమాల వత్తిడితో గతంలో (2018)లో చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల ముందు ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేయడం జరిగిందని,ఎన్నికల తరువాత ప్రభుత్వం మారడం జరిగింది. అలాగే గతంలో (2018) ప్రతిపక్షంలో వున్న వై.యస్. జగన్మోహన్ రెడ్డి గారు పాదయాత్ర, ఎన్నికల ప్రచార సందర్భంలో మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు నెలల లోపు శంకుస్థాపన చేసి సంవత్సరం కాలంలో పూర్తి చేస్తామని కడప జిల్లా ప్రజానీకానికి హామీ ఇచ్చారని, 2019 లో అధికారంలోకి వచ్చిన తరువాత వై.యస్. జగన్మోహన్ రెడ్డి గారు శంకుస్థాపనకే పరిమితమై ఉక్కు పరిశ్రమ పనులను ప్రారంభించకుండా, నిధులను కేటాయించకుండా జగన్ సర్కార్ 5 సంవత్సరాలు పాటు నిర్లక్ష్యంగా



వ్యవహరించి జిల్లా ప్రజానీకాన్ని నిరుద్యోగ యువతీ,యువకులను ఘోరంగా మోసం చేసిందని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తి అయితే ప్రత్యక్షంగా 10000 వేలు మంది నిరుద్యోగులకు పరోక్షంగా 25000 వేలు మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని,అలాగే ఈ పరిశ్రమకు అనుబంధంగా మరీ కొన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంటుంది, వీటి చుట్టూ రవాణా వ్యవస్థ (లారీలు, బస్సులు, ట్యాక్సీలు, ఆటోలు మొదలగునవి) హెూటల్స్ , లాడ్జీలు, టూరిజం, కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు, వివిధ కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలు బాగా అభివృద్ధి చెంది, వీటి ద్వారా కూడా కొన్ని వేల మంది నిరుద్యోగులకు ఉపాధి దొరికే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు, కాబట్టి ఇప్పటికైనా నూతనంగా ఏర్పడిన ఎన్.డి.ఎ. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి వెంటనే ఉక్కు పరిశ్రమను నిర్మించి,నిరుద్యోగ యువతీ యువకుల వలసలను నివారించి వారికి ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశం కల్పించి, కడప జిల్లా ప్రజల చిరకాల కళ స్వప్నాన్ని నెరవేర్చాలని, జిల్లా ప్రజల నిరుద్యోగ యువతీ, యువకుల ఆకాంక్షలకు అనుగుణంగా ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి నిధులు కేటాయించి, ఉక్కు పరిశ్రమను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం (పిఆర్ఎస్ వైఎఫ్) గా ఆయన విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓ.నాగేంద్రబాబు, పిఆర్ఎస్ వైఎఫ్ పులివెందుల పట్టణ పిఆర్ఎస్ వైఎఫ్ నాయకులు తరుణ్, రవితేజ, విష్ణు, అజయ్, చంద్రకిరణ్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన శ్రీరామ్ చినబాబు



మదనపల్లె మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా ముఖ్యమంత్రి శ్రీరామ్ చినబాబును ఆప్యాయంగా పలకరించారు. మదనపల్లి అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని, నీరుగట్టువారి పల్లెలో చాలామంది చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని,దీనిని దృష్టిలో ఉంచుకొని చేనేతల సమస్యలను పరిష్కరించి,చేనేత రంగానికి మహర్దశ తీసుకురావాలని కోరారు. వీటన్నింటిని సీఎం పరిశీలించి పూర్తి సహకారం అందిస్తానని భరోసానిచ్చారు. అనంతరం శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ గత వైకాపా నాయకుల ఆగడాలకు సామాన్య ప్రజలు స్వేచ్ఛగా జీవించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇటీవల ప్రజాదర్బార్ కార్యక్రమంలో తాను పాల్గొన్నానని,వందలాదిగా ప్రజలు తాము ఎదుర్కొన్న ఇబ్బందులను అర్జీల రూపంలో అందజేయగా,తమ మనసు చలించిపోయిందన్నారు.గత ప్రభుత్వంలో ఇబ్బందులను ఎదుర్కొన్న ప్రజలకు అండగా ఉంటామని,అదేవిధంగా ప్రజలకు అన్యాయం చేసిన గత ప్రభుత్వ పాలకులు, అధికారులకు శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఏపీకి పూర్వ వైభవం లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఆయనతోపాటు యువ నాయకులు లోహిత్ చంద్రబాబును కలిసిన వారిలో ఉన్నారు.

## ప్రొద్దుటూరు డిఎస్‌పిగా భక్తవత్సలం

ప్రొద్దుటూరు (క్రైమ్): ప్రొద్దుటూరు డీఎస్పీగా వున్న మురళీ ధర్‌ను పోలీస్ హెడ్ క్వార్టర్‌లో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశిస్తూ ఎస్‌పిడిఓగా భక్తవత్సలాన్ని నియమిస్తూ బుధవారం ఆదేశాలు జారీచేసింది. ఆమేరకు మురళీధర్ వెళ్లిపోవడంతో ఒకటి రెండురోజుల్లో డిఎస్‌పిగా భక్తవత్సలం రాన్నున్నారు.

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, మేజర్‌న్యూస్ : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద వివిధ కేటగిరీలకు చెందిన పెన్షన్ లబ్ధిదారులందరి కీ ఆగస్టు 1వ తేదీ గురువారం ఉదయం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి చేతుల మీదుగా పెన్షన్ లు పంపిణీ చేయడం జరుగుతుంది. గురువారం ఉదయం 6:00 గంటలకు రాయచోటి పట్టణంలోని వీరబల్లిరోడ్డు, వార్డు నెంబర్ 1, ఒకటవ సచివాలయం మాసపేట నందుపెన్షన్ లు పంపిణీ చేయడం జరుగుతుంది. ఉదయం 6:30 గంటలకు అబ్బవరం గ్రామంలో, 7:00 గంటలకు బాదం చెట్టు వీధి, 4వ వార్డు కొత్తపల్లి-3 సచివాలయం నందు, ఉదయం 7:30 గంటలకు పాత రాయచోటి మెయిన్ రోడ్డు లోని మసీద్ వార్డు నెంబర్ 32, ఉదయం 8 గంటలకు కే .రామాపురం మెయిన్ రోడ్డు వార్డు నెంబర్ 19 సచివాలయం నందు పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతుంది. ఉదయం 8:30 గంటలకు ఎస్ ఎన్ కాలనీలోని వార్డు నెంబర్ 16, 10వ సచివాలయం నందు, ఉదయం 9 గంటలకు సంబేపల్లి గ్రామంలోని నామాలగుట్ట హరిజనవాడ నందు పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుంది. పెన్షన్లు పొందే లబ్ధిదారులందరూ అందుబాటులో ఉండి పెన్షన్లు పొందవచ్చునని మంత్రితెలిపారు.

## గిరిజనులకు మెడికల్ క్యాంప్




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, జి శ్రీదేవి చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారి సూచనల మేరకు బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ ప్రొద్దుటూరు మండలం లింగాపురం ఎస్టి కాలనీ నందు, జమ్మల మడుగు మండలం, అంబవరం గ్రామపంచాయతీ, చిటిమిటి చింతల నందు గిరిజనులకు మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగినది. స్పెషలిస్ట్ డాక్టర్లచే గిరిజనులకు వైద్య సదుపాయాల అందించడం జరిగింది, బిపి, షుగర్ టెస్ట్ లు చేయడం జరిగింది, ఉచితంగా ఈసీజీ ఏర్పాటు చేసి టెస్ట్ లు చేయడం జరిగినది, మెడికల్ స్టాల్స్ ను న్యూట్రిషన్ స్టాల్స్ ను ఏర్పాటుచేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగినది. అనంతరం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ( గిరిజన హక్కుల రక్షణ, అమలు) పథకం 2015, గిరిజనుల పరిం క్షణకై కొన్ని ముఖ్యమైన చట్టాలు అయిన షెడ్యూల్ తెగలు ఇతర సాంప్రదాయ అటవీ నివాసులు (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం 2006, షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూల్ గల (దురాగతాల నిరోధక) చట్టం 1989, నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009, భూమి స్వాధీనం చేసుకునేందుకు పునరావాసం, పునరావాసం కల్పనలో సరైన పరిహారం, పారదర్శకత హక్కు 2013, పంచాయతీల (షెడ్యూల్ ప్రాంతాలకు పొడిగింపు చట్టం) 1996, రాజ్యాంగం లోని ఐదు, ఆరవ షెడ్యూల్, ఎన్ డి పి ఎస్ చట్టము, అటవీ చట్టం, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి ఎస్.భార్గవి చైర్ పర్సన్ కం జూనియర్ సివిల్ జడ్జ్, మండల న్యాయ సేవా సమితి జమ్మలమడుగు, డిప్యూటీ డిఎంహెచ్వో శివప్రసాద్, శాంతికల, అసిస్టెంట్ ట్రైబల్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య, ఎంపీడీవో లింగాపురం ఎస్టీ కాలనీ మరియు చిటిమిటి చింతల ఎస్టీ కాలనీ, సిడిపిఓ లింగాపురం ఎస్టీ కాలనీ మరియు చిటిమట్టి చింతల ఎస్టీ కాలనీ, జమ్మలమడుగు బార్ సెక్రెటరీ మురళీధర్ రెడ్డి, కే కులాయమ్మ, సర్పంచ్ శివచంద్రారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జమ్మలమడుగు కల్పన, ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ, వైద్యాధికారులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి వారు, గిరిజనులు పాల్గొన్నారు.

# ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతం కొరకు రాపిడ్ శాంపిల్ సర్వే

### జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్

రాయచోటి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతం కొరకు జిల్లా వ్యాప్తంగా సర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ తెలిపారు. ఇందులో భాగంగా సంబంధిత జిల్లా అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు బుధవారం సాయంత్రం ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగస్వాములైన, డీలర్లు, ఎం డి యు వాహన దారులు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్లు, ఇతర టోకు వర్తకులు, గ్యాస్ డీలర్లతో సమావేశం నిర్వహించి పౌరసరఫరాలలోని సమస్యలను తెలుసుకుకొని ప్రభుత్వముకు నివేదించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న రేషన్ డీలర్లు, గ్యాస్ మరియు పెట్రోల్ ఏజెన్సీల యజమానులు .... బయోమెట్రిక్ పరికరాలు, వేయింగ్ మిషన్లు, ఈ కేవైసీ లలోని వివిధ రకాలైన సమస్యలను జిల్లా సంయుక్త కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ.... పౌరసరఫరాలలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రఘురాం, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శివరాం, జిల్లాలోని వివిధ డీలర్లు రైస్ మిల్లర్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.




## సంయుక్త కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేత





రాయచోటి, మేజర్‌న్యూస్ కార్పొరేట్ సామాజిక బాధ్యత క్రింద సంయుక్త కలెక్టర్, రాజంపేట మరియు మదనపల్లి సబ్ కలెక్టర్ లు ముగ్గురు విద్యార్థులకు స్కాలర్షిప్ సర్టిఫికెట్లను అందించారు. క్రెడిట్ యాక్సిస్ గ్రామీణ లిమిటెడ్ కంపెనీ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం లో భాగంగా అన్నమయ్య జిల్లాకు చెందిన పదవ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు ఇంటర్మీడియట్ చదువుకోవడానికి ఒక్కొక్కరికి రూ.15 వేలు స్కాలర్ షిప్ వారి బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరిగిందని సిఏజిఎల్ సంస్థ డివిజనల్ మేనేజర్ జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, రాజంపేట సబ్ కలెక్టర్ నైదియా దేవి, మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ ల చేతుల మీదగా విద్యార్థులకు బుధవారం ఉదయం రాయచోటి సంయుక్త కలెక్టర్ చాంబర్ నందు సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగింది. ఈ మొత్తం నగదును సిఏజిఎల్ కంపెనీ కార్పొరేట్ కార్యాలయం, బెంగళూరు నుండి సిఎస్ఆర్ లో భాగంగా అశ్విత, చెల్ల భవ్య, కాసువారి పల్లి నందిని విద్యార్థులకు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, సిఏజిఎల్ కంపెనీ డివిజనల్ మేనేజర్ జగదీష్, ఏరియా మేనేజర్, బ్రాంచ్ మేనేజర్ లు పాల్గొన్నారు.

## తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను తెలిపే పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్

**రాయచోటి, మేజర్‌న్యూస్ :**

పుట్టిన పిల్లలకు తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను తెలిపే పోస్టర్ను జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్ర బుధవారం మధ్యాహ్నం రాయచోటి కలెక్టరేట్లోని తన ఛాంబర్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ..... బిడ్డ జన్మించిన మొదటి గంటలోనే తల్లి యొక్క పసుపు రంగులోని పాలు అమృతం లాంటివని, వీటి ద్వారా బిడ్డకు అతి ముఖ్యమైన పోషకాలు అందుతాయి అన్నారు. పుట్టిన పిల్లలకు తల్లిపాలే శ్రేయస్కరమని, వీటికి ప్రత్యామ్నాయం లేదని అందరూ గుర్తించాలన్నారు. పుట్టిన పిల్లల సంపూర్ణ మానసిక వికాసం కేవలం తల్లి పాలతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొండయ్య, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిలో జిల్లాను ప్రధమ స్థానంలో ఉంచడమే లక్ష్యం

### ప్రజా పిర్యాదుల్లో ఎక్కువ భూ సమస్యలే జర్నలిస్టులకు సహకారం అందిస్తా జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్



కడప కలెక్టరేట్ మేజర్‌న్యూస్: కడప జిల్లా చరిత్ర ఎంతో గొప్పదని ఇక్కడ ప్రాచీన కాలం నాటి దేవాలయాలు,కోటలు, నిర్మాణాలు ఎన్నో ఉన్నాయని,ఆ చరిత్రను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ అన్నారు బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటుచేసిన విలేకరులతో ఇష్టా గోష్టి కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా పిర్యాదుల వేదిక లో వస్తున్న ఆర్జీలలో 90/% శాతం భూ సమస్యలే ఉన్నాయని చెప్పారు 10/% శాతం పింఛన్లు, రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు అంతే కాకుండా భూ రిజిస్ట్రేషన్ ల ప్రక్రియలో కూడా సమస్యలు ఉన్నాయని ముఖ్యంగా బద్వేలు, రాజంపేట ప్రాంతాల్లో ఈ సమస్య ఉందని చెప్పారు ఆయా ప్రాంతాల్లో ఆర్డీవో స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు అనంతరం ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధానకార్యదర్శి, 99 టివి స్టాఫ్ రిపోర్టర్ బెల్లం రాజు మాట్లాడుతూ గత 2014-19 సంవత్సరాల క్రితం లాగే అక్రిడియేషన్ల విషయం లో చిన్న, పెద్ద పేపర్లు అనే బేధం లేకుండా అందరికీ ఇవ్వాలని, జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు విద్యా సంస్థల్లో 50/% శాతం రాయితీ వచ్చేలా చూడాలని కోరారు మెల్ల ప్రభ రిపోర్టర్ ముని కుమార్ మాట్లాడుతూ లంకమల అభయారణ్యంలో ఉన్న లంక మల్లేశ్వర దేవాలయం, నిత్య పూజయ్య కోన, పాలకొండకు సంబంధించిన ఆలయాల్లో అభివృద్ధితో పాటు బద్రత కల్పించాలని కోరారు ఎన్ యూ జె ఐ మాజీ కౌన్సిల్ సభ్యుడు, సూర్య రిపోర్టర్ జ్యోతి జార్జి మాట్లాడుతూ పూర్వం జిల్లా కేంద్రంగా సిద్ధవటం ఉండేదని ఆ చరిత్ర మరుగున పడకుండా గండికోట ఉత్సవాల్లాగే సిద్ధవటం కోటకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు అంతే కాకుండా కడప నగరంలో మాసాపేట సర్కిల్‌లో వెంకటేశ్వర స్వామి టెంపుల్ నమూనా, అల్మాస్ పేట సర్కిల్లో దర్గా నమూనా నిర్మించారని, మరియా పురం సర్కిల్ నందు క్రైస్తవ నమూనా ఏర్పాటు చేయాలని కోరగా కలెక్టర్ సాను కూలంగా స్పందించారని చెప్పారు ఇందులో పలు అంశాలను పాత్రికేయులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు అనంతరం జర్నలిస్టులు కలెక్టర్‌ను సన్మానించారు ఈ కార్యక్రమం లో ఎలక్ట్రానిక్ మీడియా, బ్యూరోలు రమేష్, చంద్ర మోహన్ రాజు, కిశోర్, శ్రీనాథ్ రెడ్డి ప్రింట్ మీడియా స్టాఫర్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ద్యారంగ సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం చొరవ చూపాలి

### అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అంకం శివారెడ్డి



సుండుపల్లి మేజర్ న్యూస్ : సుండుపల్లె మండలం రాయవరం మడితాడు హై స్కూల్స్ లో జరుగుతున్న ఎస్టియు సభ్యత్వ నమోదు సమస్యల సేకరణ కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లా ఎస్టీయూ అధ్యక్షులు అంకం శివారెడ్డి పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు గత ప్రభుత్వంలో రావాల్సిన బకాయిలైన పెన్షన్ బెనిఫిట్స్, పిఎఫ్ ఫైనల్ పేమెంట్స్, తాత్కాలిక లోన్లు, ఏపీ జి ఎల్ ఐ ఫైనల్ పేమెంట్స్, తాత్కాలిక లోన్లు, సరెండర్ లీవ్ తదితర బకాయిలు ఇప్పటికీ రాక ఉపాధ్యాయులు ఆర్థికంగా చిన్న భిన్నం అయ్యి వడ్డీలకు తీసుకొని ఇబ్బంది పడుతున్నారు. నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులకు అండగా నిలవాలని ఇబ్బందికరంగా మారిన యాప్స్ ను తొలగించాలని, తల్లికి వందనం ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకే అందించాలని, అర్ధాంతరంగా ఆగిపోయిన నాడు నేడు కార్యక్రమం గుత్తేదారులకు అప్పగించి పూర్తి చేయించాలని, ప్రస్తుతం పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకొని 30 శాతం ప్రకటించి ఆదుకోవాలని 117 రద్దు చేయాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు రవీంద్రా రెడ్డి,ఇస్మాయిల్ రాష్ట్ర మైనారిటీ కో కన్వీనర్ అరిఫుల్లా జిల్లా మైనార్టీ కన్వీనర్ మన్వర్ భాష, సిపిఎస్ కన్వీనర్ అంజద్ భాష ,గణపతి,అజీజుర్ రెహ్మాన్ ,వెంకటరమణ నాయక్ ,నాగరాజ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోయిన వరి నాట్లను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు



కమలాపురం మేజర్ న్యూస్ లవణాల శాతం ఎక్కువగా ఉండటం వలనే వైరు పంట ఎండిపోయిందని ఊటుకూరు వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలిపారు మండల పరిధిలోని మీరాపురం పుట్లంపల్లి సంబటూరు గ్రామాలలో వరి పొలాలను వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు డాక్టర్. శ్రీనివాసాచారి డాక్టర్ సునీల్ డాక్టర్. మాధవి, సమన్వయకర్త డాక్టర్. వీరయ్య కమలాపురం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి మండల వ్యవసాయ అధికారి సరస్వతి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సందర్శించిన గ్రామా లలో వరి నారుమల్లు ప్రధాన పొలాల్లో రైతులు కేఎన్ఎమ్ 1638 733 రకాలను సాగుచేశారు. అన్ని పొలాల్లో నాటిన 3రోజుల నుండి పూర్తిగా పైరు ఎండిపోయిందని అందులో ప్రధానంగా మాడు లక్షణాలు కనిపిస్తున్నాయి అన్నారు. దీనికి గల కారణాల కొరకు వరి పొలాల నుండి నీరు మట్టిని సేకరించడం జరిగింది. వ్యవసాయ పరిశోధన స్థానం ఊటు కూరులో వీటిని విశ్లేషించగా లవణశాతం 3 నుండి 10 1గా ఉన్నాయి. సాధారణంగా లవణ శాతం 2 కంటే తక్కువ ఉన్నప్పుడు మాత్రమే సాధారణ పెరుగుదల మొక్కలలో ఉంటుంది. దీని నివారణకు గాను పాలీఫీడ్(19-19-19) 5 గ్రాములు 0.2 గ్రాములు చిలేటేడ్ జింక్ సల్ఫేట్ కలిపి నాటిన 3 రోజు నుండి పిచ్చికారి చేయాలి అని తెలిపారు. సంబటూరు గ్రామంలో పూతదశలో ఉన్న మినుము పంటను కూడా సందర్శించడం జరిగింది. మినుములో ఆకు ముడుత లక్షణాలు గుర్తించి దీని నివారణకు గాను డైఫన్ థయురాన్ 1.25 గ్రాములు 13-0-45ను 10 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని శాస్త్రవేత్తలు తెలియజేశారు. కార్యక్రమం వ్యవ సాయ విస్తరణ అధికారి దస్తగిరి రైతు సంఘం నాయకులు ప్రభాకర్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## చిన్నారులను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సుధా



అట్లూరు మేజర్ న్యూస్: అట్లూరు మండలంలోని పెద్దకామ సముద్రం ప్రాథమిక పాఠశాల ఆవరణలో గ్రామాలలో 24/7 త్రి పేస్ ఆర్ డిఎస్ఎస్ విద్యుత్ పనుల కోసం సిమెంట్ స్తంభాలను నిర్లక్ష్యంగా పాఠశాల ఆవరణలో పెట్టడంతో పాఠశాల లోపలికి వెళ్తున్న చిన్నారులపై ఆ విద్యుత్ స్తంభాలు పొర్లడంతో ఐదుగురు చిన్నారులు గాయాల బారినపడి కడప రిమ్స్‌లో చికిత్స తీసుకుం టున్న చిన్నారులను అట్లూరు మండల వైసిపి కన్వీనర్ ముడమాల ప్రభాకర్ రెడ్డి ద్వారా సమాచారం తెలుసుకుని బుధవారం బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ ప్రభుత్వ ఆసుపత్రి కడప రిమ్స్‌లో చిన్నారులను పరామర్శించి ఘటన ఏ విధంగా జరిగిందో చిన్నారుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు వారికి ధైర్యం చెప్పి చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు పాఠశాల ఆవరణలో జరి గిన సంఘటనకు సంబంధించి నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు ఎమ్మెల్యే వెంట చిన్నారు లను పరామర్శించిన వారిలో అట్లూరు మండల వైసీపీ కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ రాజవోలు వెంకట సుబ్బారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, మద్దిక మునిరెడ్డి, మాధవరెడ్డి పరామర్శించారు.

## ఏపీయూడబ్ల్యూజే జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

### రాష్ట్ర కార్యదర్శి పల్లేటి రామసుబ్బారెడ్డి



రాజంపేట, మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా రాయచోటిలో ప్రీతం రెసిడెన్సీలో గురువారం జరిగే ఏపీయూడబ్ల్యూజే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి పల్లెటి రామసుబ్బారెడ్డి పిలుపు నిచ్చారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏపీయూ డబ్ల్యూజే జిల్లా మహాసభల కరపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం జిల్లా మహాసభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభ లకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరవు తున్నారు అన్నారు. వీరితోపాటు కలెక్టర్ చామకూరి శ్రీధర్, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు హాజరు కావడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్నప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల పెద్ద సంఖ్యలో పాల్గొని ఏపీయూడబ్ల్యూజే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలన్నారు. కార్య క్రమంలో ఏపీయూ డబ్ల్యూజే నాయకులు భాస్కర్, వెంకటరెడ్డి, సురేష్,మంద శివయ్య, త్రివిక్రమ్, కళ్యాణ్, సుబ్బ నరసింహులు, దుర్గయ్య, శ్రీహరి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## స్కూల్ పిల్లలపై దొర్లిపడిన కరెంటు స్తంభాలు



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలంని పెద్దకామ సముద్రం ప్రాథమిక పాఠశాల ఆవరణలో విద్యుత్ అధికారులు, స్కూల్ టీచర్లు, ఆర్ డిఎస్ఎస్ గుత్తేదారుడు నిర్లక్ష్యం కారణంగా స్కూలుకు వెళ్లే చిన్నారులు బుధవారం ఆసుపత్రి పాలయ్యారు. గ్రామాలలో 24/7 త్రి పేస్ ఆర్డిఎస్ఎస్ విద్యుత్ పనుల కోసం సిమెంటు స్తంభాలను నిర్లక్ష్యంగా పాఠశాల ఆవరణలో పెట్టడంతో పాఠశాల లోపలికి వెళ్తున్న స్కూలు పిల్లలపై ఆ విద్యుత్ స్తంభాలు పొర్లడంతో ఐదుగురు చిన్నారు లు గాయాల పాలయ్యారు. వారిలో ఐదవ తరగతి చదువుతున్న 10 సంత్స రాల బాలిక గద్దె స్రవంతి కాలు విరగగా మిగతా నలుగురు చిన్నారులకు ప్రతీక 9, రిత్విక 9, రోషన్ 6, రుషికి గాయాలయ్యాయి స్కూలు టీచర్లు, విద్యుత్ అధికారులు, ఆర్డిఎస్ఎస్ గుత్తేదారుడు నిర్లక్ష్యాన్ని తీవ్రంగా గ్రామ స్తులు చిన్నారుల తల్లిదండ్రులు ఖండిస్తూ వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసు కోవాలని కోరారు సమాచారం తెలుసుకున్న అట్లూరు మండల ఎస్సై కేసి రాజు సంఘటన స్థలానికి చేరు కుని అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి కడప ప్రభుత్వ ఆసుపత్రి రిమ్స్‌కు తరలించారు.

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు



చిన్నమండెం మేజర్ న్యూస్ మండలంలోని మల్లూరు హైస్కూల్ లో పారా మెడికల్ స్టాఫ్ జి.మనీలా మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ, చేతులు ఎల శుభ్రపరుచుకోవాలి,వ్యక్తిగత పరిశుభ్రత సరిగ్గా లేకపోతే ఇన్ఫె క్షన్ భారిన పడతాము బాల్య వివాహాలు ఈ మధ్య చాలా జరుగుతున్నాయి, మనం ఎంత నివారించిన,మన జిల్లాలో కేస్‌లు వస్తూనే ఉన్నాయి.బాల్య వివాహాలు జరగడం వల్ల,బాలికలకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి,ప్రసవ సమయంలో ప్రసవం జరగక బాలిక చనిపోవడం వంటివి జరుగుతాయని వివరించారు. కేస్ వర్కర్స్ ప్రశాంతి కుమారి మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి,వాళ్ళకి ఏదైనా సమస్య వస్తే 1098 నెంబర్‌కి కాల్ చేయొచ్చని, బాల్య వివాహాలు జరిగితే కూడా ఈ నెంబర్‌కి కాల్ చేయొచ్చని వివరించారు, ఈ మధ్య అమ్మాయిలు అబ్బాయిలు చెప్పిన మాటలు విని వాళ్ళ తో వెళ్లిపోవడం, వాళ్ళ మాయలో ఈజీ గా పడిపోయి తల్లితండ్రులకి చెప్పకుండా లేచిపోవడం వంటివి జరుగుతున్నాయి. తల్లితండ్రులు పిల్లలతో ఫ్రీగా మాట్లాడే స్వేచ్ఛ వాళ్ళకి ఇవ్వాలని సూచించారు.మన అన్నమయ్య జిల్లాలో బాల్య వివాహాలు జరగకూడదు అంటే మనం అందరం తప్పకుండా కృషి చేస్తే ఇలాంటివి అదుపు చేయొచ్చని పేర్కొన్నారు.

మండలంలోని మల్లూరు హైస్కూల్ ఎందు బుధవారం పారా మెడికల్ స్టాఫ్ జి.మనీలా మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ, చేతులు ఎలా శుభ్రపరుచుకోవాలి,వ్యక్తిగత పరిశుభ్రత సరిగ్గా లేకపోతే ఇన్ఫెక్షన్ భారిన పడతాము బాల్య వివాహాలు ఈ మధ్య చాలా జరుగుతున్నాయి, మనం ఎంత నివారించిన,మన జిల్లాలో కేస్‌లు వస్తూనే ఉన్నాయి. బాల్య వివాహాలు జరగడం వల్ల, బాలికలకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి, ప్రసవ సమయంలో ప్రసవం జరగక బాలిక చనిపోవడం వంటివి జరుగుతాయని వివరించారు.

సూర్య
www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, కొండాపురం, దువ్వూరు.

అన్నమయ్య జిల్లా : తంబళ్ళపల్లి, మొలకల చెరువు, గుర్రంకొండ, సంబేపల్లి, కలకడ.

సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468, 8897594213